VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

I పేజీలు 6 సయాపైసలు రిజిష్టర్డు నెం A 193

ఆహ్వానం
10-9-58 బుధవారం
శ్రీ వెంకటేశ్వర సిల్కుప్యాలెస్
పెయిన్ బజార్ — విజయవాడ-1
వారి నూతనవస్త్రవ్యాపార ప్రారంభోత్సవ సందర్భమున వారి పోషకులకు మరియు పాల్గొనగోరువారు మా వద్ద లభించుచున్న సిల్కు, కాటన్, రెడీమేడ్ దుస్తులు అభిమానించి
ప్రార్థనలు
పుదుపల్లి వెంకటేశ్వరరావు,
కుదిరిపర్తి సర్వనారాయణ చౌదరి
NVKR

విశాలాంధ్ర
సంపుటి 7 * విజయవాడ సోమవారం భాద్రపదం 17-1880 [సెప్టెంబరు 8-1958] * సంచిక 170

Iris Inks for ALL PENS IN FIVE COLOURS
ఐరిస్ సిరాలు
ఫౌన్‌టెన్ కలాలకు చాలా మంచివి.
తయారు చేయువారు:
Research Chemical Laboratories,
Madras-4, Bangalore-3 New Delhi-1.
RECHLAB'S Iris INK

తైవాన్‌తోసహా తీరప్రాంత దీవులన్నీ చైనావే — ప్రధాని నెహ్రూ

పరిస్థితులు విషమిస్తున్నవని పత్రికా గోష్ఠిలో ప్రకటన

కేరళబొంబాయిఆహారసమస్యలపై వ్యాఖ్య

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7

తైవాన్ చుట్టుపక్కల ప్రాంతంలో పరిస్థితి చాలా తీవ్ర రూపం ధరిస్తున్నదనీ, చైనాతీర ప్రాంతంలోని దీవులూ, తైవానూ ఇప్పుడు కాకపోతే కొంతకాలానికైనా చైనా ప్రజారిపబ్లిక్‌కే చెందుతాయనీ ప్రధాని నెహ్రూ నేడు ఉద్ఘాటించారు.

ఈ వాస్తవిక విషయాన్ని అంతా తెలుసుకోవలసి భారతం ఏర్పడిందంటూ నేను లోగడ వెలిబుచ్చిన అభిప్రాయాన్ని మార్చుకోవలసిన అగత్యం ఎంతమాత్రం కన్పించటం లేదు. నిజానికి తర్వాత జరిగిన ఘటనలు, అందిన సమాచారం కూడా నా అభిప్రాయాన్ని ధ్రువపర్చాయి.

కేరళలో ప్రతిపక్షాలు అన్ని సందర్భాలలోను సక్రమంగానే ప్రవర్తించాయని నేను చెప్పటంలేదు. కాని, అక్కడి ప్రభుత్వంపై హెచ్చు బాధ్యత వుంది. భద్రత కలవన్న భావంప్రజలలో కల్గించటం ప్రభుత్వ కర్తవ్యంఅని శ్రీ నెహ్రూ అన్నారు.

దోపిడీగాండ్రు విచ్చల విడిగా ప్రవర్తించే ప్రాంతాలలో ఏర్పడిన అభద్రతా పరిస్థితినీ, రాజకీయ అభద్రతా పరిస్థితిని ఒకేవిధంగా పరిగణించటానికి వీలులేదు. శాంతి భద్రతలు కాపాడలేకపోవటంవల్ల మొదటి అభద్రతా పరిస్థితి ఏర్పడుతుంది. పోతే, రెండవది దీనికి కొంచెం భిన్నమైనది.

రాజకీయ పార్టీలపై గురిపెట్టబడటంతో కొత్తపరిస్థితి ఏర్పడుతుంది ఇది దురదృష్టకరమైన పరిస్థితి. ఈ పరిస్థితిని కేరళ ప్రభుత్వం బుద్ధిపూర్వకంగా సృష్టించకపోవచ్చు. అభద్రతా పరిస్థితి ఏర్పడటం కేరళ ప్రభుత్వ అధీనంలోనిది కాదని నేను గట్టిగా చెప్పగలను. ఒక్కొక్కప్పుడు ఒకరు చేపట్టిన చర్యలవల్ల విశృంఖలమయ్యే శక్తులను అదుపులో పెట్టలేకపోయినందువలనే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందా ఏర్పడవచ్చు అని శ్రీ నెహ్రూ సన్నాయి.

ఉత్తర ప్రదేశ్‌లో ఆహార కొరత వల్ల ఏర్పడిన ప్రమాదకర పరిస్థితి కొంతవరకు తగ్గిపోయిందనీ, అ రాష్ట్రంలో ధరలు తగ్గుముఖం పట్టాయనీ చెప్పుతూ శ్రీ నెహ్రూ ఇలా అన్నారు. రాష్ట్రంలో ఏర్పడిన క్లిష్టపరిస్థితులను తిండి గింజల వ్యాపారులు తమ స్వార్థానికి ఉపయోగించుకొన్నారు. ధరలను పెంచారు. కాని, ప్రజాప్రయోజనం దృష్టికి వారు తలొంచి, ఇప్పుడు ధరలను కొంతవరకు తగ్గించక తప్పలేదు.

యు. పి. లో ప్రతిపక్షాలు సాగిస్తున్న ఆందోళన సోద్యమాలు ఆహార ఉత్పత్తిని పెంచడానికేగానీ, ధాన్యాల పంపిణీని మెరుగుపర్చడానికగానీ దారితీయవని శ్రీ నెహ్రూ విమర్శించారు.

అఖిలపక్ష సహకారం

ఆహార సమస్యవంటి జాతీయ సమస్యల విషయంలో అన్ని పక్షాలు పార్టీ విభేదాలను విస్మరించి సహకార దృష్టితో కలిసి పని చేయాలి. అందుకే నేను పార్లమెంటులోని ప్రతిపక్ష నాయకులందరినీ సమావేశపర్చి, ఇష్టాగోష్ఠి చర్చలు సాగించాను. రాష్ట్రప్రభుత్వాలు కూడా ఇదే పనిచేయాలని నేను సూచిస్తున్నాను అని శ్రీ నెహ్రూ అన్నారు.

బొంబాయి

బొంబాయి రాష్ట్ర సమస్యను ప్రస్తావించి శ్రీ నెహ్రూ ఇలా అన్నారు:

"ద్విభాషా రాష్ట్రాన్ని భాషా ప్రయుక్త రాష్ట్రాలుగా విభజించకుండా నిరోధించే అధికారం నాకు లేదు. అయితే పార్లమెంటు చేసిన నిర్ణయాన్ని శాంతియుతమైన ప్రజాతంత్ర పద్ధతుల ద్వారా మార్చేటట్లు ప్రయత్నించాలి"

తైవాన్ విముక్తికై చైనా కృతనిశ్చయం

ప్రధాని చౌ-ఎన్-లై హెచ్చరిక

హాంకాంగ్, సెప్టెంబర్ 6

తూర్పు ఆసియాలో అమెరికా సైనిక జోక్యానికి తలపడుతున్నదని, దీనిని చైనా ప్రజలు ఎంత మాత్రమూ సహించబోరని చైనాప్రధాని చౌ-ఎన్-లై నేడు హెచ్చరించారు. చైనాదీవుల్ని ఆక్రమించుకుని కూర్చున్న చాంగ్ ముఠాపై దెబ్బతీసేందుకు చైనా ప్రభుత్వానికి సంపూర్ణ హక్కు వుందనీ, తైవాన్, పెస్కాడోర్ దీవుల విముక్తికై చైనా ప్రజల కృతనిశ్చయాన్ని భంగపరిచే శక్తి ఏదీ లేదనీ ప్రధాని చౌ-ఎన్-లై స్పష్టపరిచారు.

ప్రధాని చౌ-ఎన్-లై చేసిన ఈ ప్రకటనను పెకింగ్ రేడియో ప్రసారం చేసింది.

చైనా చైనా ప్రజారిపబ్లిక్‌లో అంతర్భాగమేనని ఆయన పునరుద్ఘాటించారు. అయితే తూర్పు ఆసియా సమస్యపై ఒక ఒడంబడికకు రావడానికి, సంప్రతింపులు సాగించడానికి తాముంతా సిద్ధంగానే వున్నామని చౌ-ఎన్-లై పేర్కొన్నారు.

తూర్పుఆసియా ప్రాంతంలో అమెరికా చైనికి జోక్యానికి తలపడిందని ఆయన విమర్శించారు. ఈ సైనిక జోక్యాన్ని చైనాప్రజ లెంతమాత్రం సహించలేరని హెచ్చరించారు.

అయినప్పటికీ, 1957 డిసెంబరులో అమెరికా-చైనాలమధ్య రాయబారుల స్థాయిలో జరిగి తెగిపోయిన సంభాషణల్ని తిరిగి సాగించడానికి చైనా ప్రభుత్వం సిద్ధంగా వుందని కూడా చౌ-ఎన్-లై చెప్పారు.

చైనా ప్రభుత్వ హక్కు

చైనా భూభాగంలో అంతర్భాగమైన తైవాన్, పెస్కాడోర్, క్విమోయ్, మట్సూ దీవుల్ని అన్యాక్రాంతంచేసిన చాంగ్-కై-షేక్‌దళాలపై దెబ్బ మీద దెబ్బతీయడానికి చైనా ప్రభుత్వానికి సంపూర్ణ హక్కులున్నాయని ప్రధాని చౌ-ఎన్-లై ఉద్ఘాటించారు.

"ఐదు రోజుల నుండి ఎడతెగకుండా జోక్యంవున్నా చైనా వ్యవహారాలపై దురాక్రమణ జరిగిస్తూ వస్తుంది. తైవాన్, పెస్కాడోర్ దీవుల్ని విముక్తిచేసేందుకు చైనా ప్రజలు తీసుకున్న నిర్ణయానికి అంతే తిరుగులేదు.

"తమ సముద్ర ప్రాంతాలైన క్విమోయ్, మట్సూ దీవులు, కీలక కేంద్రమైన చాంగ్ ప్రాంత నిరంతరం యుద్ధ వేదికలుగా వుపయోగపడడాన్ని చైనాప్రజలు సహించి వూరుకోవడం అసంభవమైన విషయం.

"చాంగ్ ప్రభుత్వానికి కొమ్ము కాయడంలో అమెరికా, చైనా అంతర్గత వ్యవహారాల్లో జోక్యం కల్పించుకుంటోంది. ఇది పిరాన్ సంకల్పానికు, అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు పూర్తి వ్యతిరేకం."

అమోయ్, ఫూచౌ నగరాలకు సమీపంలో వున్న క్విమోయ్, మట్సూ ద్వీప సముదాయం చాలా కాలంనుండి చైనాభూభాగంగా దురాక్రమణ పూరితచర్యలకు ఆలవాలమై వుంటున్నాయని చౌ-ఎన్-లై చెప్పారు.

తూర్పు ఆసియా ప్రాంతంలో అమెరికా సైనిక కేంద్రం లేకుండా తైవాన్, పెస్కాడోర్ దీవులు ఈ సరికే విముక్తిచెందివుండేవని కూడా చౌ-ఎన్-లై అన్నారు.

6 లక్షల కిలోవాట్ల అణువిద్యుత్కేంద్రం

మాస్కో, సెప్టెంబరు 6

సోవియట్‌లో లక్ష కిలోవాట్లు విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసే కొత్త అణు విద్యుత్కేంద్రం స్థాపించబడిందని టాస్ వార్తా సంస్థ వెల్లడించింది.

ఈ విద్యుత్కేంద్రం శాలక్రమంలో 6 లక్షల కిలోవాట్లను ఉత్పత్తి చేయగలదని తెల్పింది.

ఇది సోవియట్ వారి రెండవ అణు విద్యుత్కేంద్రం. మొదటి కేంద్రం 54 లో స్థాపించారు. అందులో 5 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి తయారవుతోంది. ప్రపంచంలో అణుశక్తిమండి విద్యుచ్ఛక్తి తయారుచేసిన మొట్టమొదటి యంత్రాగారమిది.

ఆహార సమస్యపై అన్నిపక్షాలఐక్యకృషి

ప్రధాని నెహ్రూ ప్రయత్నానికి శ్రీ అజయ్ ఘోష్ హర్షం

లక్నో, సెప్టెంబరు 6

ఆహార సమస్యను జాతీయ ప్రాతిపదికపై పరిష్కరించే నిమిత్తం ప్రధాని నెహ్రూ అఖిలపక్ష సమావేశం జరపటం హర్షదాయకమని భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అజయ్‌ఘోష్ ప్రకటించారు.

అఖిలపక్ష సహకారంతో ఆహారసమస్యను పరిష్కరించాలన్న శ్రీ నెహ్రూ ప్రయత్నం సఫలమయ్యేదీ లేనిదీ ఇప్పుడు ఉత్తరప్రదేశ్‌లో తేలాలని కూడా శ్రీ ఘోష్ చెప్పారు.

ఉత్తర ప్రదేశ్‌లో ఆహార ఆందోళన సందర్భంలో ఇంతవరకు 500 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు అరెస్టు అయ్యారనీ, రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో 24 మంది కమ్యూనిస్టులు నిరాహారదీక్ష సాగిస్తున్నారనీ శ్రీ ఘోష్ తెలిపారు.

నేడిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో శ్రీ ఘోష్ ఇంకా ఈక్రింది అంశాలు పేర్కొన్నారు:

లక్నోలోని నిరాహారదీక్ష సాగిస్తున్న కమ్యూనిస్టులలో కొందరు చాల నీరసస్థితిలో వున్నారు. కాని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడటానికి సిద్ధంగాలేదు. ప్రతిపక్షాల సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వం కాలదన్నుతోంది.

అఖిలపక్ష సహకారంతో ఆహార సమస్యను పరిష్కరించాలన్న శ్రీ నెహ్రూ ప్రయత్నానికి ఇప్పుడు ఉత్తర ప్రదేశ్‌లో అగ్నిపరీక్ష ఎదురైంది.

ప్రకృతి ఉపద్రవాల వల్ల ఆహార రంగంలో ఏర్పడిన యిబ్బందులను ప్రతిపక్షాలు తమ స్వార్థానికి వినియోగించుకొంటున్న వంటూ ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న ఆరోప

(మిగతా 2 వ పేజీలో)

అరబ్ ఐక్యత

ఇరాక్ విదేశాంగమంత్రి వెళ్లడి

కైరో, సెప్టెంబరు 6

మొరాకోరాజు మహమ్మద్, ట్యునీషియా అధ్యక్షుడు హబీబ్ బూర్గిబా ఐక్య అరబ్ రిపబ్లిక్‌లో చేరేందుకు తమ అభిలాషను ప్రకటించారని ఇరాక్ విదేశాంగమంత్రి టోమాల్డ్ వెల్లడించారు.

ఇరాక్ విదేశాంగమంత్రి బ్రిగేడియర్ టోమాల్డ్ కైరోలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, ఇటీవల తాను మొరాకో, ట్యూనీషియా దేశాలలో ఫలప్రదమైన చర్చలు సాగించానని చెప్పారు. బ్రిగేడియర్ టోమాల్డ్ ఈరోజు అరబ్ రిపబ్లిక్ వున్న రాయబారులతో సంభాషణలను సాగించారు.

తూర్పు, పశ్చిమజర్మనీలు సమాన ప్రాతిపదికపై సహకరించుకోవాలని తూర్పుజర్మనీ పశ్చిమజర్మనీకి ప్రతిపాదనచేసింది.

అహింసా పద్ధతులు: కమ్యూనిస్టుల వైఖరి

ప్రధానకార్యదర్శి శ్రీఅజయ్ ఘోష్ వివరణ

లక్నో, సెప్టెంబరు 6

భారతదేశంలో సోషలిజాన్ని శాంతియుత పద్ధతులలోనే స్థాపించ వచ్చునని కమ్యూనిస్టుపార్టీ విశ్వసిస్తున్నదని ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ్‌ఘోష్ ప్రకటించారు.

కమ్యూనిస్టు పార్టీ ఏ నాడూ హింసను తన మతంగా స్వీకరించలేదని నేడిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో ఆయన ఉద్ఘాటించారు.

కమ్యూనిస్టు పార్టీ అకస్మాత్తుగా నిరాహారదీక్షలకు, అహింసా పద్ధతులకు ఉపక్రమించినదని చెప్పటం సరికాదంటూ శ్రీ ఘోష్ ఇలా అన్నారు:

"అహింస అన్నది మా పార్టీ స్వీకరించిన ఖచ్చితమైనవిధానం. అహింస అన్నది ఎత్తుగడకాదు; మా మతమూ కాదు."

నిరాహార దీక్షలు ప్రజాభిప్రాయాన్ని సమీకరించటానికి తోడ్పడ్డాయి. ఏర్పడిన ప్రమాదకర పరిస్థితులను ప్రభుత్వంచేత గుర్తింపజేయటానికి దోహదమిచ్చే ఏ ఆందోళనా పద్ధతినైనా సరే మూర్ఖపు స్వీకరిస్తుందని ఆయన అన్నారు.

ఫలానా పోరాటపద్ధతినే చేపట్టాలన్న మార్క్సిస్టు సిద్ధాంతాన్ని మార్క్సిజం సూచించదు. అంతర్యుద్ధం హింసాచర్యలతో ప్రమేయం లేకుండా మా లక్ష్యం సాధించటమే మా ఉద్దేశం. మా లక్ష్యాన్ని అహింసా పద్ధతులలో సాధించవచ్చును. ప్రభుత్వ విధానాలలో మార్పు సాధించాలన్న లక్ష్యంతోనే ఉత్తర ప్రదేశ్‌లో మా కార్యక్రమాన్ని నిరసన వ్రతం వూనారు. శాంతియుత పోరాటపద్ధతులకే మేము కట్టుబడి వుంటాం అని శ్రీ అజయ్ ఘోష్ నుడివారు.

కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం పట్ల కేంద్రం అవలంబిస్తున్న వైఖరిపై మీ వ్యాఖ్యానం ఏమిటని విలేఖరులు వేసిన ప్రశ్నకు శ్రీ ఘోష్ ఇలా సమాధానమిచ్చారు:

కేరళ విషయంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి ఎలాంటిదో అందరికీ తెలిసినదే దానిని గురించి ఇప్పుడు కొత్తగా చెప్పవలసిందేమీలేదు. ఆహార ధాన్యాలను కేటాయించే విషయంలో కేంద్ర ప్రభుత్వం కేరళపట్ల పాక్షికదృష్టిని ప్రదర్శించలేదని శ్రీ ఘోష్ అన్నారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 21 వ మహాసభ

1959 జనవరి 27 న జరపాలని కేంద్ర కమిటీ విస్తృత సమావేశంలో నిర్ణయం

మాస్కో, సెప్టెంబరు 6

సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ 21 వ మహాసభ 1959 జనవరి ఆఖరివారంలో జరుగుతుందని నేడిక్కడ అధికారికంగా ప్రకటించారు.

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ విస్తృత సమావేశంలో తీర్మానం చేసినట్లు 'టాస్' వార్తా సంస్థ ప్రకటించింది.

సోవియట్ మాజీ ప్రధాని మార్షల్ బుల్గానిన్‌ను పార్టీ కేంద్ర కమిటీ అధ్యక్షుడ్నుంచి తొలగించాలని కూడా కేంద్రకమిటీ విస్తృత సమావేశంలో నిర్ణయించారని 'టాస్' ప్రకటనలో పేర్కొన్నారు.

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ అసాధారణ 21 వ మహాసభను 1959 జనవరి 27 న జేసిన సమావేశపర్చాలని నిశ్చయించారు.

1959-'65 మధ్యకాలంలో సోవియట్ జాతీయార్థికాభివృద్ధికి సంబంధించిన అంశాలపై పార్టీ అసాధారణ మహాసభలో ప్రధాని కృశ్చేవ్ ఒక నివేదిక సమర్పిస్తారనీ, దానిపై మహాసభ చర్చలు జరిపి, నిర్ణయాలు చేస్తుందనీకూడా 'టాస్' తెలుపుతోంది.

ఇజ్రాయిల్‌కు రష్యా హెచ్చరిక

మాస్కో, సెప్టెంబరు 6

సమీప, మధ్య ప్రాచ్యంలో ఇజ్రాయిల్ సాహసాలకి ఉద్రిక్తతను ఎక్కువ చేస్తున్నకొద్దీ లక్ష్యించడానికి మాత్రం కృషి చేయడంలేదని, తన ఆయుధాన్ని ఇజ్రాయిల్ బాధ్యతా రహితంగా వాడ్తే వుంటుందని సోవియట్ యూనియన్ ఒక లేఖలో తెలియజేసింది.

నిన్ననే ఈ లేఖను సోవియట్ ఉపవిదేశాంగమంత్రి వి. వి. కుజ్నెత్సోవ్ మాస్కోలోని ఇజ్రాయిల్ రాయబారికి అందజేశారు.

చైనాతో చర్చలకు అమెరికా సంసిద్ధత

కొమింటాంగ్ ప్రయోజనాలకు మాత్రం భంగం కలగరాదట

వాషింగ్టన్, సెప్టెంబరు 6

చైనా ప్రధాని చౌ-ఎన్-లై, తూర్పు ఆసియా సమస్యపై అమెరికాతో సంప్రతింపులు సాగించేందుకు చైనాప్రభుత్వ సంసిద్ధతను తెలియజేస్తూ చేసిన ప్రకటనకు అమెరికా ప్రభుత్వం తన ఆనందం తెలుపుతూ ఒక ప్రకటన చేసింది.

ప్రెసిడెంట్ ఐసన్‌హోవర్ 90 నిముషాలసేపు తన సలహాదారులతో సంప్రతించిన మీదటనే, అమెరికా ప్రకటన వెలువడింది.

అమెరికా అధ్యక్షుడు ఎన్. చౌ-ఎన్-లై రేడియో ప్రకటనను శ్రద్ధగా పరిశీలించారనీ, తిరిగి రాయబారుల స్థాయిలో సంప్రతింపులు సాగించాలనే చౌ-ఎన్-లై ప్రతిపాదన అమెరికా ప్రభుత్వానికి ఆమోదయోగ్యమని ఈ ప్రకటనలో వుంది.

ఈ ప్రకటనలో ఇంకా యిలా వుంది.

దురాక్రమణ లక్ష్యాలతో ఐక్యరాజ్యసమితి నిర్వహణలోనివారని తమ పెట్టంబరులో చేసిన "చరుత్వాత్ర" "ప్రకటనకు అంగీకారంగా చౌ-ఎన్-లై ప్రకటనను తాము భావిస్తున్నాం."

సమస్యా పరిష్కారానికి బలప్రయోగం సాధనంకాదు అనేది అమెరికా విధానమనీ, శాంతియుత విధానాన్నే తాము గట్టిగా అనుసరిస్తామనికూడా ఆ ప్రకటనలో వుంది.

1955 లో జెనీవాలో రాయబారుల స్థాయిలో ప్రారంభించిన సంప్రతింపులకు చైనా కమ్యూనిస్టులు విఘాతం కలిగించారని ఆ ప్రకటనలో నిందించారు.

వార్సాలోని అమెరికా రాయబారి చైనా కమ్యూనిస్టులతో సంప్రతింపులు సాగించేందుకు సంసిద్ధంగా వున్నారనీ, అయితే అమెరికా ప్రభుత్వం తన మిత్రరాజ్యమైన కొమింటాంగ్ చైనా పాలకులకు భంగం కలిగించే ఏ మరుతుకూ అంగీకరించదనీ ఆ ప్రకటనలో వుంది.

శ్రద్ధాంజలి
విజయవాడ పాత్రికేయులు
ది ఓరియంటల్
ఫొటోగ్రాఫర్ అండ్ స్టోర్సు
అనే ప్రముఖ వ్యాపారసంస్థ
యజమానులయిన
శ్రీ తుమ్మల పటుంబరావు
చౌదరిగారు
ది 3-9-1958 సాయంత్రం
గంటలు 5-30 లకు
ఆకస్మికంగా పరమపదించిరి
వయస్సు సుమారు 38 సం॥లు

వారి ఆత్మ శాంతి కొరకు
విజయవాడ సత్యనారాయణపురం నివాసులు వీధిలోని వారి స్వగృహమందు
17-9-1958 న పెద్దకర్మ జరుగును
వారి స్వగ్రామమైన పెద్దపులిపర్రు తాడేపల్లి సంస్థానంలో
18-9-1958 న వారి సమాధియందు తులసి పూజ జరుపబడును.

విళంబినామ సంవత్సర
చాంద్రమాన నిబ్రశావణం
బహుళ దశమి రా. 12-11
ఆరుద్ర రా. 8-47

నిశాలరాంధ్ర

సోమవారం 8-9 58
శకమాన భాద్రపదం 17-1880

కార్యాచరణ అవసరం

దేశంలో ఆహార పరిస్థితి నానాటి విషమిస్తున్నది. ఉత్తర ప్రదేశ్, బీహార్, బెంగాల్ రాష్ట్రాలలోని పెద్ద జిల్లాలలో కరువుపరిస్థితి తీవ్రమైనది. ఉత్తర ప్రదేశ్‌లోని ప్రతిపక్షపార్టీలన్నీ ఆహారసమస్యపై విస్తృత ఆందోళన సాగిస్తున్నాయి.

ప్రధాని నెహ్రూ ఈ సమస్య తీవ్రతను గుర్తించి ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం జరుపటం సముచితంగా ఉంది. ప్రతిపక్ష పార్టీలైన కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టుపార్టీ, తదితర పార్టీల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆహార సమస్యను, రాజకీయ విభేదాల కతీతమైన జాతీయ సమస్యగా పరిగణించాలని, ఈ సమావేశంలో అందరూ అంగీకరించారు.

సమావేశాలు, చర్చలతో సంతృప్తిపడక సత్వర కార్యాచరణకు ప్రభుత్వం పూనుకోవలసిన సమయం నేడాసన్నమైంది.

ఏమంటే, ఉత్తరప్రదేశ్, బీహార్, బెంగాల్ రాష్ట్రాలలో ఆహార పరిస్థితి ఇంతగా విషమించటానికి అక్కడ రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు, పరిపాలనా యంత్రాంగంలోని అవినీతి ముఖ్యకారణాలు. ఈలోపాలను తొలగించవలసిన బాధ్యత కాంగ్రెసు పార్టీపైనా, కేంద్ర ప్రభుత్వంపైనా ఉన్నది.

బెంగాల్ రాష్ట్రం ఉదాహరణే తీసుకుందాం.

మంత్రి శ్రీ పి. సి. సేన్ ఆధ్వర్యాన నిర్వహించబడుతున్న ఆహార మంత్రిత్వశాఖలో అవినీతి, లంచగొండితనం విపరీతంగా సాగుతున్నదని అప్పట్లో బెంగాల్ మంత్రివర్గంలో సభ్యుడుగా వున్న శ్రీ సిద్ధార్థశంకర్ నాలుగునెల క్రితమే ఆరోపించారు. రాష్ట్రంలో ఆహార పరిస్థితి అధ్వాన్నం కావటానికి శ్రీ పి. సి. సేన్ ప్రదర్శిస్తున్న ఆశ్రితపక్షపాతం, బంధుప్రీతి ప్రధాన కారణాలని శాసనసభలో బహిరంగ పరచారు. ఈ నేరాలను విచారించాలన్న కోర్కెను ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్ నిరాకరించటంతో, ఆయన, మంత్రివర్గం నుండి కాంగ్రెసుపార్టీ నుండి, రాజీనామాయిచ్చి, శాసన సభ్యత్వాన్నికూడా వదలుకొని తిరిగి స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికలలో పోటీచేశాయి. ఈ ఉపఎన్నికలలో రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ తదితర ప్రతిపక్షపార్టీలు శ్రీ రే అభ్యర్థిత్వాన్ని బలపరచాయి.

శ్రీ రే, కాంగ్రెసు అభ్యర్థిని పదివేల పై చిలుకు మెజారిటీతో ఓడించి గెలుపొందారు.

రాష్ట్ర మంత్రివర్గ విధానాలపై సూటిగాజరిగిన ఈ ఎన్నికగుణపాఠాలను గ్రహించగల విజ్ఞత రూఢమయితే బెంగాల్ మంత్రివర్గం తన నామా చేయవలసింది. కనీసం ఆహారమంత్రి శ్రీ పి. సి. సేన్‌ను బర్తరఫు అయినా చేయవలసింది.

కాని ఇవేవీ కనబడటం లేదు. సిద్ధార్థశంకర్ మంత్రిగా ఉన్నప్పుడు ఆహారమంత్రిత్వశాఖపై వచ్చిన ఆరోపణలకు విచారించడానికి కాంగ్రెసుపార్టీ ఒక ఉపసంఘాన్ని నియమించింది. ఆ ఉపసంఘం నివేదికను ప్రకటించటానికి ముఖ్యమంత్రి నిరాకరించటం శ్రీ రే నామాయిగల కారణాలలో ఒకటి. నేటికీ ఆ నివేదిక విడుదల చేయబడలేదు. ఆహారమంత్రిత్వశాఖపై శ్రీ రే చేసిన అరోపణలన్నీ నిజమని ఈ ఉపసంఘం తన నివేదికలో తెలియజేసినందువలనే, ముఖ్యమంత్రి దానిని ప్రకటించ నిరాకరిస్తున్నాడని తెలుస్తున్నది.

ఇది ఇలా ఉండగా బెంగాల్‌లోని కాంగ్రెసు నాయకులు, కాంగ్రెసుశాసనసభ్యులు కొంతమంది కలిసి, శ్రీ పి. సి. సేన్‌ను ఆహార మంత్రిత్వ శాఖనుండి తొలగించవలసిందిగా ముఖ్యమంత్రిని కోరుతూ ఒక నివేదిక సమర్పించినట్లు కూడా తెలుస్తున్నది. రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్య నాయకుడు శ్రీ భూపేష్ గుప్త సూచనమేరకు బెంగాల్ ఆహార సమస్యను పరిశీలించడానికి ఒక పార్లమెంటు సభ్యుల ప్రతినిధి బృందాన్ని పంపటానికి కేంద్ర మంత్రి శ్రీ జైన్ అంగీకరించిన విషయం పాఠకులకు విదితమే.

బెంగాల్ ఆహార పరిస్థితిపై ఇంత రాద్ధాంతం జరుగుతున్నా ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయి మాత్రం తన కేమీ పట్టనట్లు కోజులు గడుపుతున్నారు. ప్రజాసమస్యలవల్ల కాంగ్రెసు మంత్రి వర్గాలకుగల నిర్లక్ష్య వైఖరికి శ్రీ బి. సి. రాయి వైఖరి ఒక మచ్చుతునక.

ఆహారసమస్యపై అఖిలపక్ష చర్చలద్వారా ఒక సత్సంప్రదాయాన్ని నెలకొల్పిన ప్రధాని నెహ్రూ మరొక అడుగు ముందుకువేసి, బెంగాల్ ఉత్తరప్రదేశ్ మంత్రివర్గ విధానాలను మార్పించాలి. ముఖ్యంగా బెంగాల్ ఆహార మంత్రిపైవచ్చిన ఆరోపణలను విచారించి, తగుచర్య తీసుకోవాలని కోరుతున్నాం.

శ్రీ పి. సి. సేన్‌పై కాంగ్రెసువారి ఒత్తిడి

కలకత్తా, సెప్టెంబరు 6

కష్టపడు బంగాల్ ఆహారశాఖ మంత్రి శ్రీ పి. సి. సేన్ తీసివేయవలసిందిగా ఆహారశాఖను తప్పించాలని సుమారు 50 మంది కాంగ్రెస్‌వాదు ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్‌పై ఒత్తిడి తెస్తున్నారని తెలుస్తోంది. వీరిలో అనేకమంది శాసనసభ్యులు కూడా వున్నారు.

వీరి అభిప్రాయాలు సాకల్యంగా విన్నందుకు ముఖ్యమంత్రి తమ వీరి ప్రతినిధులను కలుసుకొని మాట్లాడుతున్నారు. "ఫ్రీప్రెస్ ఆఫ్ ఇండియా" పత్రిక విలేఖరితో ఒక ముఖ్య కాంగ్రెస్‌వాది ఇలా అన్నాడు: "సేన్ చేతినుండి ఆహారశాఖను ఏ కారణం తప్పించవలసిందే. కాకపోతే ఆ శాఖకు కొత్త పరిక్రమణాలు ఏ ఇతర శాఖలో అప్పగించి తప్పు."

మీరు ఆహారశాఖ వదలుకొంటున్నారుగదా అని శ్రీ సేన్‌ను అడిగగా ఆయన "నేనని గాని, కాదనిగాని చెప్పడానికి నిరాకరించారు శ్రీ బి. సి. రాయ్ ఈనెల 10వ తేదీ ఢిల్లీకి కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి వెళ్ళినప్పుడు పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ వ్యవహారాలు అధిష్టానవర్గంతో చర్చిస్తారని తెలుస్తోంది.

పంజ్యనీలో రౌలెట్ కేంద్రాలు

లాహోర్, సెప్టెంబరు 6

పంజ్యనీలోని పలు జిల్లాలలో ప్రజల కదలికలపై కొత్త ఆంక్షలు విధించడానికి ప్రభుత్వ అధికారులతో పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎస్. పి. సింగ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందాలు పనిచేస్తున్నాయి. ఇవి "రౌలెట్ కేంద్రాలు" అనే పేరుతో ప్రసిద్ధి చెందినవి. ఇవి ఇప్పటికే పనిచేస్తున్నాయని పత్రికలు వ్రాస్తున్నాయి. ఈ కేంద్రాలు ఇప్పుడు ఆ ప్రాంతమంతా విస్తరించి పనిచేస్తాయని ప్రభుత్వం ప్రకటించింది.

"జాట్టామండ్" అనే పారిశ్రామిక ప్రాంతానికి కొద్ది మైళ్ళదూరంలోనే ఈ రౌలెట్ కేంద్ర నిర్మాణం జరుగుతోంది. ఈ ప్రాంతంలో 6 లక్షల 50 వేలమంది ప్రజలు నివసిస్తున్నారు.

అంతర్జాతీయ విద్యార్థి మహాసభ

పెకింగ్, సెప్టెంబరు 6

ఈనెల అఖిల ప్రపంచ విద్యార్థి మహాసభ ఈనెల 4వ తేదీన ఇక్కడి ప్రారంభమైంది. మహాసభకు 70 దేశాలనుండి 200 మంది ప్రతినిధులు, పరిశీలకులు హాజరైనారు.

సెప్టెంబరు 18వ తేదీవరకు యీ మహాసభ జరుగుతుంది.

విశాఖపట్నం న్యూపోర్టు పోర్టు స్వీకరణకుండి వాషింగ్టన్‌కు చేరారు.

బ్రిటన్‌లో జాతి విద్వేషాల వ్యాప్తి

లండన్, సెప్టెంబరు 6

ఇటీవల లండన్‌లో ప్రారంభమయిన జాతివిద్వేషాలు పలు ప్రాంతాలకు వ్యాపిస్తూ వున్నాయి.

ఈరోజు నాటింగ్‌హిల్, రిచ్‌మండ్ జాతులకు చెందిన కొట్లాటలు ప్రారంభమయ్యాయి. కొంతమంది పాకిస్తానీయులూ, శ్వేతజాతులవారూ మధ్య జరిగిన ఘర్షణలో ముప్పైమంది గాయపడ్డారు. ప్రజలంతా గుమిగూడి పోలీసులకు సహకరించవలసిందిగా కోరారు.

పోలీసులు మధ్యలోని కొట్టాడుతున్న వారిని అరెస్టు చేశారు.

సల్లవాళ్లను చంపమని నినాదాలు

ఫ్లాట్‌లండ్‌లో పెద్ద పారిశ్రామిక కేంద్రమయిన గ్లాస్టోలో "నల్లవాళ్ళను చంపండి" "గ్లాస్టోలో నల్లవాళ్ళగాలి పోరాదు" అనే నినాదాలు రాసేడమోడలపై వ్రాసివున్నాయి.

ఈ విషయమై ఒక పత్రిక సంపాదకీయం ప్రస్తావిస్తూ, ఇలాంటి రాతలతో గ్లాస్టో నగరాన్ని కలుషితం చేయరాదని ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

బ్రిటన్‌లో ఎన్నడూలేని ఈ జాతి విద్వేషం సమస్యపై బ్రిటిష్ మంత్రివర్గం వచ్చేవారం చర్చించనున్నదని తెలుస్తోంది.

మైరా సమస్య తేలేలో జూర్పు

వాషింగ్టన్, సెప్టెంబరు 6

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు అరికట్టడానికి - కొద్దిరోజులక్రితం మైరా సమస్య పరిష్కారానికి ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఏర్పడిన కమిటీకి సమర్పించిన నివేదికలో కొన్ని మార్పులు చేయవలసిందిగా తీర్మానించారు.

కమిటీసభ్యులు శ్రీ పాన్నలాల్ గోపాలస్వామి అయ్యంగార్, శ్రీ గుర్బచ్చన్ సింగ్ బ్రార్, శ్రీ పుట్టాస్వామి రాజారామారెడ్డి, శ్రీ సుబ్రహ్మణ్యం ఆంధ్రప్రదేశ్ మైనారిటీ కమిషన్ చైర్మన్ యూనియన్ ఆఫ్ ఇండియా ప్రతినిధి శ్రీ రామనాథ్ తదితరులు ఈ తీర్మానాన్ని ఆమోదించవలసిందిగా కోరారు. ఆ ప్రకారం యూనియన్ ప్రతినిధి సెప్టెంబరు 8వ తేదీ ఉదయం జరుగనున్న సమావేశం 10వ తేదీవరకు నిలుపుచేశారు. కమిటీవారు యూనియన్ నాయకులు శ్రీ పి. సి. రెడ్డి, శ్రీ పి. రామకోటయ్య, శ్రీ సి. సి. సుబ్రహ్మణ్యం, శ్రీ నీలాచోహన్‌రావుగార్లను కలిసి వివరాలు తెలియజేశారు.

ప్రజాసోషలిస్టుల సత్యాగ్రహ కమిటీ

అల్లాబాద్, సెప్టెంబరు 6

ఉత్తర ప్రదేశ్‌లో సత్యాగ్రహ ఉద్యమం నడపడానికై రాష్ట్ర ప్రజాసోషలిస్టుపార్టీవారు ముగ్గురితో కూడిన ఒక కమిటీని నియమించారని తెలుస్తోంది.

సోవియట్ ఉక్కు పరిశ్రమల వ్యవస్థ అత్యంత వైభవంగలదిగా వున్నదని అమెరికా ఉక్కు పారిశ్రామిక ప్రతినిధివర్గ అభిప్రాయం.

ఆహారసమస్యపై శ్రీ అణయ్

(1 వ పేజీ తరువాయి)

నలుగు మేధావులు శ్రీ [illegible] గారు, ఆయన ఇలా సమాధానం చెప్పారు:

ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలు కొన్ని కాలం క్రితం, పరిస్థితిని అంచనా కట్టడంలో జరిగిన పొరపాట్లవల్లనూ, ప్రభుత్వయంత్రాంగం అసమర్థతవల్లనూ ఉత్తరప్రదేశ్‌లో తీవ్ర పరిస్థితి ఏర్పడింది.

అధికధర పరుసల వర్తకులు [illegible] వ్యాపారం సాగిస్తున్న కీలక వ్యాపారాన్ని అరికట్టడానికి తీవ్ర కృషి చేయడమేకాక, ఆ అవకతవకలను తీవ్రమైనవిగా పరిగణించి, కొంత వ్యవధి కావాలని కోరారు. ఆ ప్రకారం యూనియన్ ప్రభుత్వం కొన్ని చట్టాలను శీఘ్ర తేదీ ఉదయం జరుగనున్న పార్లమెంటు 10వ తేదీవరకు నిలుపుచేశారు. కమిటీవారు యూనియన్ నాయకులు శ్రీ పి. సి. రెడ్డి, శ్రీ పి. రామకోటయ్య, శ్రీ సి. సి. సుబ్రహ్మణ్యం, శ్రీ నీలాచోహన్‌రావుగార్లను కలిసి వివరాలు తెలియజేశారు.

ప్రతిపక్షాల ఆందోళన ఫలితం

ఆహారసమస్య పరిష్కారం విషయంలో ఆందోళన ఏ విధంగా తోడ్పడుతుందని విలేఖరులు ప్రశ్నించగా శ్రీ ఘోష్ ఇలా జవాబిచ్చారు.

మీ ప్రశ్నకు ఎటువంటి ప్రశ్నలతో జవాబిస్తాను. ప్రతిపక్షాల ప్రారంభించిన ఆందోళనోద్యమంవల్ల తత్ఫలితాలు కలుగుతున్నట్టు రుజువు కావటంలేదా? ఈ ఉద్యమం ప్రారంభమైన తర్వాత రాష్ట్ర ఆహార మంత్రి ఢిల్లీకి పరుగెత్తటం, కేంద్ర ప్రభుత్వం ఉత్తర ప్రదేశ్ కు అదనంగా 25 వేల టన్నుల గోధుమ సరఫరా చేయటానికి అంగీకరించడం జరగలేదా? ప్రతిపక్షాలన్నీ కలసి మంత్రివర్గంపై విశ్వాస రాహిత్య తీర్మానం ప్రతిపాదించగానే రాష్ట్రంలో ఆహారధరలు తగ్గుముఖం పట్టలేదూ?

నిజానికి ప్రజల కష్టాన్ని ప్రతిపక్షాల నాయకులు అనుభవిస్తున్న బాధలు, నేస్తున్న త్యాగాలు నిష్ప్రయోజనం కావు. వాటివల్ల పరిస్థితి తాలు కలిగి తీరుతాయి.

ఉత్తర ప్రదేశ్‌లో కొనుగోళ్ళపాకలు పెద్ద మొత్తం ఆహార ధాన్యాలను దాచారు. వాటిని బయటకులాగి, రాష్ట్రమంతటా కాండీపోలను తెరిస్తే ఆహారకొరత తాలూకు తొలగిపోగలదని శ్రీ ఘోష్ చెప్పారు.

కేరళ వార్తాంశం

కేరళరాష్ట్రం చాలా చిన్నది. దాని జనాభా 2 కోట్లు కూడా లేదు. అయినా ఆ రాష్ట్రంలో కమ్యూనిస్టు ప్రభుత్వం 7 వేల కాండీపోలను స్థాపించింది. కాగా, ఉత్తరప్రదేశ్ వంటి విస్తీర్ణరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మూడు వేల ఎనిమిది కండల కాండీపోలను మాత్రమే నెలకొల్పింది. ఈ రెండు ముఖ్య తేడాను గమనించండి అని శ్రీ ఘోష్ చెప్పారు.

రేషనింగు వాంఛనీయం కాదు

రేషనింగును తిరిగి ప్రవేశపెట్టటం వాంఛనీయం కాదని శ్రీ ఘోష్ పేర్కొన్నారు. క్లిష్టపరిస్థితులలో ఒక రకమైన కంట్రోలు అవసరపడవచ్చు. అంతేగాని, రేషనింగు అవసరం లేదని ప్రయోజనం అంతగా వుండదని గత అనుభవం చాటి చెబుతోంది. ప్రభుత్వ యంత్రం అసమర్థంగాను, లంచగొండితనానికి ఆలవాలంగాను వున్నంతకాలం రేషనింగువల్ల ప్రజల కష్టాలు హెచ్చుతాయేగాని, యిబ్బందులు తొలగిపోవు.

రైతులను, ప్రజలను కొల్లగొట్టుతున్న వ్యాపారులు

రైతులను, ప్రజలను వ్యాపారులు ఎలా కొల్లగొట్టుతున్నారో వివరిస్తూ శ్రీ ఘోష్ ఇలా చెప్పారు:

రైతుల వద్దనుండి గోధుమను మణుకు 13 14 రూపాయల చొప్పున ఖరీదుచేసిన వ్యాపారస్థులు తిరిగి ప్రజలకు మణుకు 18 27 లేదా 28 రూపాయల చొప్పున అమ్ముతున్నారు. ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి వ్యాపారులపై ప్రభుత్వం తీసుకొన్న చర్య లేమిటో వ్యాపారస్థుల విషయంలో మెతకతనాన్ని, ప్రజల పట్ల కఠినతనాన్ని, ప్రతిపక్షాల పట్ల కక్షనూ, ప్రభుత్వం ఎందుచేత ప్రదర్శిస్తున్నదని శ్రీ ఘోష్ ప్రశ్నించారు.

సమతాలపై పరిమితి ఎందుకు విధించరు?

ఉత్తర ప్రదేశ్‌లో భూముల ఫలసాయం బాగానికి తీసికట్టుగా తయారవుతున్నదని చెప్పుతూ ఆయన ఇలా అన్నారు:

ఇరిగేషన్ పరుపాయాలన్నీ విని యోగంలోకి రాకపోవటంలేదు. సాగునీరు లాయకైన లక్షలాది ఎకరాలు బంగ్లగా వుంటున్నాయి. ఇలా ఎందుకు జరుగుతోంది? ప్రస్తుత భూకమతాలపై పరిమితులు విధించాలని ప్రణాళికాసంఘంలోని నిపుణులు సిఫారసును ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం అమలు జరపనిరాకరించిందని ఆయన అన్నారు.

నిరాహారదీక్ష ఉద్యమాన్ని విరమించబోము

ఉత్తరప్రదేశ్‌లో కమ్యూనిస్టుపార్టీ ప్రారంభించిన నిరాహారదీక్ష ఉద్యమాన్ని విరమించాల్సిన తలంపు లేదని శ్రీ ఘోష్ మరి ప్రశ్నకు సమాధానమిస్తూ స్పష్టంచేశారు.

ప్రజాసమస్యలకు సంబంధించి నంతవరకు ఇతర పార్టీలతో కలసి, ఐక్యఆందోళన లేవనెత్తటానికి కమ్యూనిస్టుపార్టీ సర్వదా సిద్ధమేనని ఆయన చెప్పారు. బీహార్, బెంగాల్‌లలోకూడా పార్టీ త్వరలో ఉద్యమాలను ప్రారంభించగలదని ఆయన చెప్పుకొచ్చారు.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అవలంభిస్తున్న ఆహార సమస్యా పరిష్కారానికి ప్రతిపక్షాల సహకారం స్వీకరించాలని శ్రీ ఘోష్ చెప్పారు.

ఆహార సమస్యపై చర్చలకు ప్రతిపక్షాల ప్రతినిధులను సమావేశ పర్చినందుకు శ్రీ నెహ్రూగారి కృతజ్ఞతలు అభినందించారు. అఖిలపక్ష సమావేశం మరొకసారి జరగవలసివస్తుంది.

ఆహార సమస్యా పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటుచేసే ఏర్పాటులో కమ్యూనిస్టుపార్టీ పాల్గొనటానికి కమ్యూనిస్టుపార్టీ సిద్ధమేనని శ్రీ ఘోష్ అన్నారు.

[illegible] ప్రధాని నెహ్రూగారితో, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి కూడా తక్షణం అన్నిపార్టీల ప్రతినిధులను సమావేశ పర్చి, ఆహార సమస్యపై చర్చలు జరపాలని ఆయన సూచించారు. ఈ సమస్యపై విస్తృతమైన అవసరమున్న సహకారాన్ని కాంగ్రెసు పక్షం సూచించాలని శ్రీ ఘోష్ చెప్పారు.

సంగ్రహ వార్తలు

నిజాంరాష్ట్రం రిపబ్లిక్‌లో ప్రస్తుతం 78 పెద్ద పరిశ్రమలు పనిచేస్తున్నాయి. వీటిలో అధికభాగం గత మూడు సంవత్సరాలల్లో కట్టినవే.

• • •

ప్రథమ బెంగాలీ రచయిత నిఖిల్ బసు మూడ్స్‌లోని విశేష జాతీయ నిఘంటువుల ప్రచురణాలయంవారు ప్రచురించారు.

శ్రీ బి. ఎన్. రెడ్డిగారికి ఫిలించేంబరు సన్మానం

విజయవాడ, సెప్టెంబరు 7

ఆంధ్రకేసరి వేంబరువారు చేయదలచిన ఉదయం శ్రీ దుర్గా కళామందిరంలో ప్రజాశక్తి సంపాదకుడు శ్రీ బి. ఎన్. రెడ్డిగారిని, వారు ఎనలేని సేవలో కర్మయోగిగా నియమించబడిన సందర్భంలో సన్మానం చేశారు. వాంబరు అధ్యక్షులు శ్రీ జి. రామరాజు గారతమస్వాగతోపన్యాసంలో శ్రీ బి. ఎన్. రెడ్డిగారు తమ కుటుంబంలో ఒకరేనని వాంబరు భావిస్తున్నదనీ, ఆయన పిలి అపరేటర్ల పరీక్షా సంఘ కార్యదర్శిగా వుండి చేసిన తరువాత కృషి చేస్తున్నారనీ చెప్పి ప్రస్తుతం సినిమా పారిశ్రామికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వివరించారు.

శ్రీ కాట వెంకట్రామయ్యగారు వేంబరు తరపున సన్మాన పత్రం సమర్పించారు. గతిత చేసిన శ్రీ రెడ్డిగారికి బహుమతిగా వేంబరువారు యిచ్చారు.

సన్మానానికి కృతజ్ఞత చెపుతూ ఆంధ్ర ప్రదేశ్‌లో సర్వ డియోలు లేనందువల్ల యీ వ్యాపారం అంతా ప్రదర్శకులు, పంపిణీ వారులమీద నిలచివున్నదనీ, మంచు మంచు చిత్ర పరిశ్రమలో యింకా మార్పులు రానున్న తరుణంలో ఆంధ్ర పరిశ్రమ వారులు కొందరుకలసి సంయుక్తంగా యీ పరిశ్రమను నడిపితే అభివృద్ధికి ఎంతైనా అవకాశం వుంటుందనీ అన్నారు. రంగు చిత్రాలు రంగంలో ప్రవేశిస్తున్నాయనీ, వాటికి మార్కెటు తెలుగులో తక్కువగా వుంటుందనీ, అందుచేత స్వీకాపాలిత్రాలతీసి ఇతర రాష్ట్రాలలో ప్రదర్శించే ఏర్పాటు చూడవలసిన అవసరత ఎంతైనా వున్నదని ఆయన అన్నారు. ఇతర రాష్ట్రాలలో తెలుగు సినిమా పరిశ్రమదార్లు శాఖలు ప్రారంభించి అక్కడ పరిస్థితులను తెల్సుకుంటూ వుండాలనికూడా ఆయన సలహా ఇచ్చారు. వేంబరువారు ఆయనకు బంగారు చిత్రాలతో సంబంధించిన ఆదాయవ్యయాలను ఇతర వివరాలను ప్రోగుచేసి క్రోడీకరిస్తే అది ఎంతో ఉపయోగపడుతుందనికూడా శ్రీ బి. ఎన్. రెడ్డిగారు సూచించారు. వేంబరువారు తమకు చేసిన ఈ సన్మానానికి కృతజ్ఞత తెల్పి, తాను ఈ పరిశ్రమ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేయగలనని ఆయన చెప్పారు.

శ్రీ డి. కృష్ణమూర్తి అభినందనలు తెల్పారు. తర్వాత వాంబరువారు శ్రీ రెడ్డిగారికి విందుచేశారు.

శ్రీ బి. ఎన్. రెడ్డిగారికి నిన్న సాయంత్రం కనకదుర్గా కళామందిరంలో వాంబరువారు సన్మానపత్రం సమర్పించారు. కుమారి శ్రీరంగం గోపాలరత్నం గానసభకే జరిగింది.

నేటి రాత్రి శ్రీ బి. ఎన్. రెడ్డి విజయవాడ పురప్రముఖులకు విందు ఏర్పాటు చేశారు.

వరహాపట్నం బోర్డు ఎన్నికలు

కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, సానుభూతిపరుల విజయం

కైకలూరు, సెప్టెంబరు 6

కృష్ణాజిల్లా కైకలూరు తాలూకా వరహాపట్నం ప్రజల పంచాయతీ ఎన్నికలలో భూస్వాముల పక్షాన్ని ఓడించి, కమ్యూనిస్టుపార్టీ సభ్యులకు, సానుభూతిపరులకు సంపూర్ణవిజయం లభించినదేశారు.

ఎన్నికైన సభ్యుల పేర్లు ఇవి: శ్రీయుతులు రామిశెట్టి జగన్నాథం, బుగనబోయిన నరసింహస్వామి, వీరవేని పదారికరావు, మోదుగుమూడి నారాయణమూర్తి, చవల కృష్ణమూర్తి, పల్లం అబ్రహాం, కొనాల సుబ్బయ్య (రిజర్వు).

పోలవరం ఎగువ పల్లపుగ్రామాలపరిస్థితి

తెలుసుకోవడానికి అధికారుల పయనం

కొవ్వూరు, సెప్టెంబరు 6

పోలవరం ఎగువన పల్లపు ప్రాంతాల స్థితిగతులను విచారించడం కోసం రేపు ఉదయం ఆర్. డి. వో, పోలీసు అధికారి లాంచీలు వేసుకొని బయలుదేరడానికి నిశ్చయించారు.

ఇంతవరకు ఆ గ్రామాలెలా వున్నాయో వర్తమానాలేవీ లేవు.

పోలవరంలో వరదనీరు చాలా భాగం తగ్గింది. మెయిన్‌రోడ్డు కనిపిస్తున్నది. నీరు తీసిన తర్వాత తాటాకు పాకలు ఒక టాకాలే మాలిపోకున్నాయి. ఇంకా పల్లపు ప్రాంతాలలో నీరువుంది. అక్కడ నీరుతీస్తే తప్ప జనం ఆవలివైపు వెళ్ళడానికి వీల్లేదు.

ఇప్పటికి పోలవరంలో 6,810 మందికి కలరా ఇంజక్షన్లిచ్చి ఇప్పటికిప్పటి కలరాలేదు. ఇంకా మొత్తం ప్రజలకు మందులు వున్నాయి.

కిరోసిన్‌లు 2 లీటర్లకు పైగా పంపిణీ చేశారు. నిన్న 20 టన్నుల 30 శేర్లు, శుక్రవారం 20 టన్నుల 58 శేర్లు బియ్యం పంపిణీ చేశారు.

కమ్యూనిస్టు నాయకులు కొందరు అప్పారావుగారు నిన్న పోలవరం వచ్చారు. ఆయనా, పోలవరం ఎంపీపీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడూ, వి. డి. వో, కాపీదారూ తింగరగా 22 టన్నుల బియ్యానికి వారు నాయకులు వచ్చారు. ఇంతవరకు 2 టన్నుల కనూలు చేశారు.

మొన్న పాతుంగ్రం గ్రామంలోట పట్టాభి అనే ఆయన పాలు ఇవ్వడం కోసం బయలుదేరగా ఆయన కుటుంబ వారిమీద కొంటవచ్చింది. ఆమె కాదనడానికి కొట్టుకొని పోయింది. ఆమె వయస్సు 85 సంవత్సరాలు విరిగి తువు

పోలవరం కిడమ్మ గ్రామానికి వచ్చే పాయంత్రం అయిన గంటకు నీటి మట్టం 207 అడుగులుంది. కొవ్వూరువద్ద 616 అడుగులు, రాజమండ్రి వంతెనవద్ద 584 అడుగులు వుంది. రాత్రి పది గంటలకు భద్రాచలం వద్ద నీటిమట్టం 18.2 అడుగులుంది

కొవ్వూరులో మూడు రోజులుగా ఉరుములతో ఉరుములున్నవి కలరాకూడా క్యాపించింది. ఇప్పటికే ఈ వర్షాధిక్యల నలభైమంది మరణించారు కలరా ఇంజక్షన్లు ఇస్తున్నారు

పోలవరానికి, కొవ్వూరుకు రాకపోకలు సాగుతున్నాయి

గోదావరి కరకట్టలను జాగ్రత్తగా కాపాడ్డానికి ఏలూరు అసిస్టెంటు ఇంజనీరు శ్రీ వై. జగన్నాథరావుగారిని నియమించారు. ఆయనా, గోదావరి స్పెషల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ శ్రీ పి. హనుమంతరావుగారు, సూపర్ వైజరు శ్రీకృష్ణమూర్తిగారు, పరిస్థితిని నివసించడంలో చాలా జాగ్రత్త వహించారు

పోలవరానికి ఎగువన వున్న ప్రాంతాల గ్రామస్తులు ఈ వరదకు పక్షే పక్షంలో వారికి తగుసహాయం చూపుతామని మంత్రి సంజీవరావుగారు నిన్న [illegible] ఆయనను కలుసుకొన్న పెద్దలతో మాట్లాడుతూ చెప్పారు శ్రీ [illegible] రావుగారు అక్టోబరులో కర్నూలు ఈ ప్రాంతానికి వస్తామని చెప్పారు. (వి. వి.)

గోదావరిడెల్టా పరిస్థితి

హైద్రాబాదు, సెప్టెంబరు 6

బరదనీరు 1953 స్థాయికి వెళ్ళి వప్పటికి గోదావరిడెల్టా ప్రాంతంలో పట్టం అంత ఎక్కువగా లేదని ఇరిగేషన్ మంత్రి కె. వి. పరమేశ్వరరావుగారు, రెవిన్యూమంత్రి కళా వెంకట్రావుగారు నేడు పత్రికల వారితో చెప్పారు. వీరుభయులూ రాజమండ్రినుండి నేడే ఇక్కడికి తిరిగి వచ్చారు.

గోదావరి గట్టుకు ఇక్కడా అక్కడా ఏవో కొద్దిపాటి దెబ్బతగిలి వుండవచ్చును. కాని ఎక్కడా గండి మాత్రం పడలేదని వారన్నారు. అయితే గోదావరిలోని లంకలు మాత్రం పూర్తిగా మునిగిపోయాయన్నారు.

వరద సమయంలో ప్రజలు చూపిన సహకార భావం చాలా గొప్పగావుందనీ, అధికారులు కూడా చక్కగా పనిచేశారనీ వారన్నారు.

'యాల్టా' శిఖరాగ్ర సమావేశం?

బుడాపెస్ట్, సెప్టెంబరు 6

ప్రస్తుత అంతర్జాతీయ సమస్యలపై ఒకరి అభిప్రాయాన్ని మరొకరు తెలుసుకోవడానికి సోవియట్ ప్రధాని నికిటా క్రుశ్చేవ్ సూర్య యూనివర్సిటీ నాయకులతోనూ, యాల్టా (క్రిమియా) శిఖరాగ్ర సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందని బుడాపెస్టునుండి వార్తలు తెలుపుతున్నాయి.

హంగరీ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి జానోస్ కాదర్ యాల్టాను సందర్శిస్తున్నారని, ఈ సందర్భంలో ఆయన సోవియట్ నాయకులతో చర్చలు జరపుతున్నారని హంగరీ వర్గాలవారంటున్నారు.

తూర్పు యూరప్ కమ్యూనిస్టు నాయకులమధ్య జరిగే ఈ శిఖరాగ్ర సమావేశంలో ప్రపంచ సమస్యలు చర్చిస్తారో యింకా వివరాలు తెలియలేదు.

తైవాన్ సమస్యలో ఐరాస జోక్యం

కెనడా ప్రధాని అభిప్రాయం

ఒట్టావా, సెప్టెంబరు 6

తైవాన్ సంక్షోభం విషయంలో ఐరాస జోక్యం కల్పించుకోవాలని కెనడా ప్రధాని జాన్ డిఫెన్‌బేకర్ నేడు కెనడా పార్లమెంటులో ఒక సూచన చేశారు.

తైవాన్, కొమింటాంగ్ మధ్య తలెత్తిన వివాదం ప్రమాదకర పరిస్థితిగా పరిణమించనున్న దశలో ఐరాస జోక్యం అవసరం కావచ్చునని డిఫెన్‌బేకర్ అన్నారు.

ఈ "ప్రమాదపరిస్థితి"ని పరిష్కరించడానికి కెనడా ప్రభుత్వం సర్వథా కృషి చేయాలని కెనడా ప్రజలు ఆశిస్తున్నారని ఆయన చెప్పారు.

ప్రధాని భూటాన్ పర్యటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6

ప్రధాని నెహ్రూ సెప్టెంబరు 16 వ తేదీన భూటాన్ పర్యటనకు బయలుదేరుతారని నేడొక ప్రకటన తెలుపుతుంది.

భూటాన్ మహారాజు ఆహ్వానంపై ప్రధాని అక్కడికి వెళుతున్నారు. ఆయన వెంట శ్రీమతి ఇందిరాగాంధీ కూడా వెళతారు.

తైవాన్‌లో అమెరికా యుద్ధనౌకల మోహరింపు

తైపే, సెప్టెంబరు 6

యాంగ్ అనే తైవాన్ నౌకా స్థావరానికి సమీపంలో అమెరికా, చాంగ్‌ముతా నౌకాదళాలు తమ యుద్ధనౌకల్ని మోహరించడం ప్రారంభించాయి. రేపు సోమవారంనాడు జరుగనున్న సంయుక్త యుద్ధనౌకా విన్యాసాలలో పాల్గొనేందుకై ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుతున్నట్లు వార్తలు తెలుపుతున్నాయి.

తమకు అత్యంతఆధునిక ఆయుధాల్ని సమకూర్చిన అండదండలతో అమెరికా చాంగ్‌ముతా నౌకాదళాలు తమ యుద్ధనౌకల్ని మోహరించడం ప్రారంభించాయి. రేపు సోమవారంనాడు జరుగనున్న సంయుక్త యుద్ధనౌకా విన్యాసాలలో పాల్గొనేందుకై ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుతున్నట్లు వార్తలు తెలుపుతున్నాయి.

చాంగ్‌ముతా కోరిక జపాన్ తిరస్కృతి

టోకియో, సెప్టెంబరు 6

ఫిలిప్పైన్స్ తిరిగి తమ రాయబారిని పంపించాలని ప్రధాని కిషి అండదండలతో వున్నట్లు, జపాన్ కూడా తైవాన్ సంక్షోభంలో చాంగ్ ప్రభుత్వాన్ని బలపర్చ దలసిందిగా జపాన్‌లోని కొమింటాంగ్ రాయబారి జపాన్ ఉపవిదేశాంగమంత్రిని అడిగారు.

ఈ విషయాన్ని జపాన్ ప్రభుత్వం "పానుభూతి"గా పంపివేస్తుందే గాని అంగీకరించదని, ఆయన తిరస్కరించారు.

సుజరాత్ సత్యాగ్రహం

అహ్మదాబాద్, సెప్టెంబరు 6

అమరవీర స్మారక సత్యాగ్రహం సందర్భంలో నేడొక్కడే ఎనిమిది మంది అరెస్టు అయ్యారు. మహాగుజరాత్ జనతాపరిషత్తువారు ప్రారంభించిన ఈ సత్యాగ్రహంలో ఇప్పటి వరకు 21 వేల మంది అరెస్టయ్యారు.

హామర్షెల్డ్ - నాజర్ సంప్రతింపులు

కైరో, సెప్టెంబరు 6

ఐరాస ప్రధాన కార్యదర్శి హామర్షెల్డ్ గతరాత్రి వివిధ అరబ్బు రిపబ్లిక్ అధ్యక్షులు నాజర్‌ని కలుసుకొని అయిదు గంటల సేపు సంప్రతించారు. ఇరాక్, జోర్డాన్, దమాస్కస్ (సిరియా ముఖ్యపట్టణం) లోనూ పర్యటించి ప్రతిష్ఠంభనలను పరిష్కరించడానికి అంగీకరించవలసిందిగా హామర్షెల్డ్ నూచించినట్లు, నాజర్ అందుకు ఖండితంగా నిరాకరించినట్లు అధికార వర్గాలవలన తెలుస్తోంది.

నాజర్ ఇంగుకు అంగీకరిస్తే తాను కూడా అందుకు ఒప్పుకుంటానని జోర్డాన్ రాజు హుసేన్ చెప్పినట్లు వినబడుతోంది. పాఠకులకు తెలిసినదే.

జోర్డాన్‌లో నాటో మూలపు ఐరాస ప్రాబల్యాన్ని నిరసిస్తూ మూసివేయడం అంగీకారం తెలిపారనీ, ఐరాస ప్రత్యేక మహాసభ తీర్మానం ప్రకారంగా అమలు జరగాలంటే అది చాలదనీ అరబ్బు రిపబ్లిక్‌వారు హామర్షెల్డ్‌కు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

హామర్షెల్డ్ నాజర్‌ని మళ్ళీ సారి కూడా కలుసుకుంటారట.

అరబ్బు లీగు కార్యదర్శిని కూడా హామర్షెల్డ్ కలుసుకుంటున్నారు. విరాసు అధికారి అరబ్బు లీగ్‌ని ఈ రూపంలో గుర్తించడం ఇదే తొలిసారి.

రాయబారుల స్థాయిలో అరబ్బు లీగు సమావేశం లేదు కైరోలో జరుగుతుంది. జోర్డాన్ ప్రతినిధికూడా యిందులో పాల్గొంటున్నాడు. ఒకవేళ దానికి బదులుగా అరబ్ లీగ్‌ని జోర్డాన్ బహిష్కరించింది.

'అల్ అహ్రామ్' వ్యాఖ్య

ప్రముఖ ఈజిప్టు పత్రిక 'అల్ అహ్రామ్' నేడు తన సంపాదకీయంలో "ఐక్య అరబ్బు రిపబ్లిక్‌లో కూడా ఐరాస ప్రతినిధివర్గాలను ఉంచాలనే ఉద్దేశం డల్లెస్ బుర్రలోనో, హుస్సేన్ బుర్రలోనో ఉంటే వుండవచ్చు. కాని అరబ్బు రిపబ్లిక్‌కి ఆ ఉద్దేశం ఎంతమాత్రమూ లేదు." అని రాసింది.

ఊగిసలాడుతూన్న హుస్సేన్ రాజు సింహాసనానికి కాపలా వుండే స్థితికి ఐరాసను దిగజార్చకూడదని అహ్రామ్ వ్రాసింది.

డిగోల్ రాజ్యాంగం: మెంచేఫ్రాన్స్ వైముఖ్యం

పారిస్, సెప్టెంబరు 6

డిగోల్ నూతన రాజ్యాంగంపై సెప్టెంబరు 28 న జరుగనున్న జనవాక్య సేకరణ సందర్భంలో తాను డిగోల్ రాజ్యాంగానికి వ్యతిరేకంగా వోటు చేస్తానని మాజీ ప్రధాని, రాడికల్ పార్టీ నాయకుడు మెంచేఫ్రాన్స్ నేడు అన్నారు.

"డిగోల్ రాజ్యాంగం దేశాభివృద్ధికి అత్యంత ప్రమాదకరం. దేశ శాంతికి, ప్రజాస్వామ్యానికి అది విఘాతం కలిగిస్తుంది. నూతన రాజ్యాంగంలోని 16 వ సూత్రం ప్రకారం ప్రధాని అధ్యక్షుడు దాదాపు నియంతృత్వాన్నే నెలకొల్పే అవకాశాలున్నాయి" అని మెంచేఫ్రాన్స్ పేర్కొన్నారు.

విదేశాలకు ఊరగాయలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6

భారతదేశంనుండి విదేశాలకు ఏటా 100 టన్నుల ఊరగాయ పచ్చళ్ళు ఎగుమతి అవుతున్నాయి. వీటిఖరీదు 12 లక్షల 25 వేలు.

ఊరగాయల ఎగుమతిని ఎక్కువ చేయడానికి ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తున్నది.

ఈ ఊరగాయల్లో కలిపిన పంచదారకు హండ్రెడ్ పెర్సెంటుకు 6.19 రూపాయల ఒకటు ఇస్తారు.

ఈ ఊరగాయ డబ్బాలకు వాడే సీసాలకు సుంకానికికూడా రిబేటు ఇస్తారు.

భారత ప్రభుత్వం అనేక దేశాలతో చేసుకొంటున్న వర్తక ఒప్పందాలలో ఈ ఊరగాయలను కూడా చేర్చింది.

అగ్నిప్రమాదాలవల్ల మిరపకాయలలో 80 శాతం పాడైపోయాయి. 5 గురు జనం చనిపోయారు. 10 మంది గాయపడ్డారు. [illegible] శ్రీలంక.

తైవాన్ సమస్యపై దేశమంతటా ఉద్యమం

ఆసియా-ఆఫ్రికా భారతీయ సంఘం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6

ఇండోనేషియా ప్రాంతంనుండి అమెరికా నౌకాదళాన్ని తక్షణమే ఉపసంహరించవలసిందనీ, ఐరాసలో సమస్యపై నాకు ప్రాధాన్యం కలిగించాలనీ కోరుతూ దేశమంతటా బ్రహ్మాండమయిన ఉద్యమం లేవదీయవలసిందిగా ఆసియా - ఆఫ్రికా సంఘీభావ భారతీయ సంఘం నేడు దేశంలోని అధీన సంస్థలన్నింటికీ విజ్ఞప్తి చేసింది.

భారతీయ సంఘం చేసిన ప్రకటనలో యిలావుంది : తైవాన్ దీవికి ఆనుకునివున్న తదితర దీవులు చైనా ప్రజారిపబ్లిక్ భూభాగంలో అంతర్భాగమే. చైనావారి ఈ కోర్కెలను ఆసియా ప్రజలందరూ బలపరుస్తున్నారు. దాని భూభాగాన్నిగాని, సముద్రజలాల్నిగాని ఎవరు దురాక్రమణ చేసినా ఆసియా ప్రజలు సహించరు. చైనాకు వ్యతిరేకంగా అమెరికా అనుసరిస్తున్న విధానం పశ్చిమాసియాలో పనిచేసే విషయంకాక తప్పదు.

లెబనాన్‌కి కొత్తగా అమెరికాటాంకులు

బీరూట్, సెప్టెంబర్ 6

"జూలీల్" అనే తీరప్రాంతానికి అమెరికా యుద్ధనౌకలలో కొన్ని టాంకులు దిగుతుతి అయినాయని "టెలిగ్రాఫ్" అనే పత్రిక వెల్లడించింది. ఈ ప్రాంతాలలో అమెరికా టాంకులు రెండు గంటలపాటు విన్యాసాలు సాగించాయని ఆ పత్రిక వ్రాసింది.

ఈ విన్యాసాలు స్థానికప్రజల్లో ఉత్కంఠతూరాళలను రేకెత్తించాయని, అందులోను లెబనాన్‌నుండి అమెరికాసేనలు వైదొలగుతాయని ఎప్పటికప్పుడు ఆశిస్తూ, ఓర్పువహిస్తున్న సమయంలోనే ఈ చర్యలు జరగడం మరింతఆందోళనకు కారణమైనాయని కూడా "టెలిగ్రాఫ్" పేర్కొన్నది.

కులాలంపూర్, సెప్టెంబరు 6

అంతర్జాతీయ 'స్వేచ్ఛా' కార్మిక సంఘ సమాఖ్యలోని ఆసియా ఖండ ప్రతినిధులు నేడిక్కడ సమావేశమై ఆసియా ఖండంలోని పరిణామాల ధోరణిలో కలుగుతున్న ఒడుదుడుకులు ఆలోచించాలని నేడొక విజ్ఞప్తి చేశారు.

గుత్త వ్యాపార సంస్థలు, చట్టా వ్యాపారము, కృత్రిమంగా ధరలు హెచ్చించడము ఇవే ధరల అస్థిరతకు ప్రధాన కారణాలని వారు వివరించారు.

యు. పి. సత్యాగ్రహం

లక్నో, సెప్టెంబరు 5

యు. పి. లో అన్న సత్యాగ్రహం చేస్తున్న ప్రజాసోషలిస్టుపార్టీ వారు నేడు వివిధప్రాంతాలలో మొత్తం 74 మంది అరెస్టయ్యారు. అరెస్టయిన వారిలో రాష్ట్ర ప్ర.సో.పార్టీ అధ్యక్షుడు శ్రీ మకుటబిహారీలాల్, కార్యదర్శి శ్రీగోండాసింగ్, పద్మాకర్ లాల్, విశ్రాంతరాయ్, ఈశ్వరీప్రసాద్, గౌరీశంకర్ రాయ్ ప్రభృతులున్నారు.

కేరళ ప్రతిపక్షాలవైఖరిపై నెహ్రూకు సూటిప్రశ్న

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7

ఉత్తరప్రదేశ్‌లో ఆహార సమస్యపై ప్రతిపక్షాలవారు నిర్మాణాత్మక వైఖరి అవలంబించాలని శ్రీ నెహ్రూ ఇచ్చిన సలహా నే, కేరళలోని ప్రతిపక్షాలకుకూడా ఎందుకు యివ్వరని పత్రికాగోష్ఠిలో విలేఖరులు ప్రశ్నించగా, అందుకు ప్రధాని సూటిసమాధానం చెప్పలేదు.

లక్నోలో జనసంఘ నాయకుల అరెస్టు

లక్నో, సెప్టెంబరు 6

లక్నో శాసనసభలో జనసంఘ నాయకుడు శ్రీ యాదవేంద్ర దత్త దూబే మరి 18 మంది జనసంఘకార్యకర్తలను నేడు పోలీసులు అరెస్టు చేశారు. వీరు ఆహార గిడ్డంగుల వద్దకు వెళ్ళి ధాన్యాన్ని స్వాధీన పరచుకొనే వుద్యమాన్ని ప్రారంభించారు.

కాజీపేట - బల్లార్షా రైలుమార్గం మరమ్మతు

హైద్రాబాద్, సెప్టెంబరు 5

కాజీపేట-బల్లార్షా రైలుమార్గాన్ని ఎడతెరిపిలేకుండా మరమ్మత్తు చేస్తున్నారు. బల్లార్షా-మానికోరీల మధ్య కల మార్గాన్ని నిన్న సాయంత్రం మరమ్మత్తు చేశారు. మిగతామార్గాలలో పని సాగుతున్నది.

శ్రీ కె. యస్. చలం వివాహం

విజయవాడ, సెప్టెంబరు 6

సినీనటుడు శ్రీ కె. యస్. చలం, శ్రీమతి వెంకటరమణగార్ల వివాహ మహోత్సవం నిన్న రాత్రి ఇక్కడ గాంధీనగర్‌లో వైభవంగా జరిగింది. పలువురు బంధుమిత్రులు హాజరయ్యారు.

వ్యవసాయ, మత్స్య దీవుల్ని కొమింటాంగుకు ధారాదత్తం చేయడానికి అవసరమైతే తన సర్వశక్తులూ ధారపోసి పోరాడడానికి అమెరికా సిద్ధంగా ఉన్నట్లు అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్ సెనేటుకు గోప్యంగా చెప్పినదాన్నిబట్టి తెలియవచ్చింది.

ప్రస్తుతం తైవాన్‌లోని అమెరికా సప్తమ నౌకాదళానికి 125 యుద్ధనౌకలు, అన్నిరకాలుగా కలిసి 600 ఆధునిక విమానాలు, దాదాపు ఎక్కడనుండి వచ్చినా వున్నవి.

బ్యాంకు ఉద్యోగుల కరుపుభిత్యం

బాన్‌పూర్, సెప్టెంబరు 6

బ్యాంకు ఉద్యోగుల కరువుభత్యాన్ని తగ్గిస్తామని బ్యాంకు యజమానులు చెప్పతున్న విషయాన్ని పార్లమెంటు సభ్యుడు అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల కార్యదర్శి అయిన శ్రీ ప్రభాత్‌కార్ ప్రస్తావిస్తూ దీన్ని బ్యాంకు ఉద్యోగులందరూ ఐక్యంగా ఎదుర్కొంటారని హెచ్చరించారు. బ్యాంకు యజమానుల ఉద్యోగుల సంఘాన్ని గుర్తించి ఉద్యోగులకు సంబంధించిన సమస్యలు సామరస్యంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

కేరళలో ప్రణాళికా పథకాలు అమలు

ఆశాభంగంగా వుందని గవర్నర్

తిరువనంతపురం, సెప్టెంబరు 6

రెండవ పంచవర్ష ప్రణాళికలోని పథకాలు అమలుజరిగిన పద్ధతి చాలా ఆశాభంగంగా ఉన్నదని కేరళ గవర్నరు కాలేట్ల సమావేశంలో ప్రసంగిస్తు అన్నారు.

"మొత్తం ప్రణాళికా వ్యయంలో 48% మాత్రమే ఖర్చుచేశాం. కాని ఇంతకన్న ఎక్కువ అభివృద్ధి చూపవలసివుంటుంది" అని అన్నారు. అధికారులు త్వరితత్వరగా పనులు నిర్వహించడం లేదనీ, వారు తమ కార్యదక్షతను ఇంకా పెంపొందించుకోవలసిన అవసరమున్నదనీ అన్నారు.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6

హెల్త్ సర్వీసెస్ డైరెక్టరు జనరల్‌గా లెఫ్టినెంట్ కర్నల్ జస్వంత్ సింగ్‌ను నియమించినట్లు నేడు భారత గెజెట్‌లో ప్రకటన వెలువడింది.

గోదావరి వరదవల్ల తెలంగాణాలో నష్టాలు

హైద్రాబాదు, సెప్టెంబరు 6

గోదావరి వరదవల్ల తెలంగాణా జిల్లాలో జరిగిన నష్టాలను గురించి ఇప్పుడిప్పుడే వార్తలువేస్తున్నాయి.

గోదావరి నది ఆదిలాబాదు, కరీంనగరు, వరంగలు, ఖమ్మం జిల్లాలోంచి ప్రవహిస్తున్నది.

ఆదిలాబాదుజిల్లా నీరు పూడు తాలూకాలలో దాదాపు పదిగ్రామాలు కొట్టుకొని పోయాయి. మరొక పదిహేను గ్రామాలలో చాలా ఇండ్లు మునిపోయాయని కానమండలి కమ్యూనిస్టు సభ్యుడు శ్రీవి. రంగారావుగారు ఒకప్రకటనలో పేర్కొన్నారు.

కడెం డాముకు జరిగిన ప్రమాదం ఫలితంగా మూడు గ్రామాలు కొట్టుకొని పోయాయనీ, 808 ఇళ్లు కరదలకు అర్పణమైనాయనీ మంత్రిగారే తెలియచేశారు.

మంచిర్యాల ప్రాంతంలో పేంపల్లి గ్రామములో 75 గుడిసెలు, పదిఇళ్ళు నష్టపడ్డాయనీ, నర్సాపూరు గ్రామంలో 50 గుడిసెలు దెబ్బతిన్నాయనీ, పాతమంచిర్యాలలో సగభాగంకూడా దెబ్బతిన్నదనీ పరిశీలకవార్త.

కరీంనగరుజిల్లాలో మంథనశాసనసభ్యుడు మంత్రి కళా వెంకటరావుగారు 250 గుడిసెలు కొట్టుకొని పోవడంతప్ప మరేమీ నష్టంజరగలేదని చెప్పారు. కాని వరదలు తీసిన తర్వాత వచ్చిన వార్తల ప్రకారం 20-25 గ్రామాలు జలమయమయ్యాయనీ, వేలఎకరాలు నీటిలో మునిగివున్నాయనీ తెలుస్తున్నది.

బూర్గంపాడు తాలూకాలో పాగాకు, మిరపతోటలు పూర్తిగా తుడిచిపెట్టుకొని పోయాయి.

ఆదిలాబాదు జిల్లాలోని భూపాలపురం, లక్కిపెట్టిపేట తాలూకాల్లో ఒక వేయి ఎకరాల సేద్యపు భూమి ఇసుక మేటలు వేసిందనిఅక్కడనుంచి వచ్చిన వార్తలవల్ల తెలియవస్తోంది.

కడెం డాముకు పడిన గండ్ల ఫలితంగా పదివేల ఎకరాలకు నీటి సరఫరా సమస్యగా పరిణమించనున్న విషయం పాఠకులకు విదితమే.

వరంగలుజిల్లా ములుగు తాలూకాలో ఎన్ని గ్రామాలు మునిగిపోయాయి.

ఖమ్మంజిల్లా పట్టాన్ని గురించి పూర్తి వివరాలేవీ అందడంలేదు.

(వి. వి.)

సైకిళ్ల ఉత్పత్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6

చిన్న పరిశ్రమల రంగంలో సైకిళ్ళ ఉత్పత్తి 1957 లో లక్షకు దాటింది. పెద్ద సైకిళ్ల ఫ్యాక్టరీలలో 1957 లో 7 లక్షల 91 వేల సైకిళ్లు తయారయ్యాయి. 1956 లో ఈ సంఖ్య 6 లక్షల 64 వేలు, 1955 లో 4 లక్షల 91 వేలు వుంది.

ఈ పెద్ద ఫ్యాక్టరీలు యు. పి, పంజాబ్‌లో ఆరేసి, పశ్చిమ బెంగాలులో మూడు, ఢిల్లీలో రెండు, మద్రాసు, బొంబాయి, పీహార్‌లో ఒక్కొక్కటి వున్నాయి.

మన దేశంలోని సైకిళ్ల పరిశ్రమలో భారతీయ పెట్టుబడి 8 కోట్ల 39 లక్షలు. విదేశీ పెట్టుబడి మొత్తం 39 లక్షల 81 వేలు.

సంకల్పిస్తేచాలు పనిచేసే యంత్రం

మాస్కో, సెప్టెంబరు 6

మానవుడు సంకల్పిస్తేచాలు, దానంతటదే పనిచేసే యాంత్రిక అవయవాలను సోవియట్‌లో సృష్టించినట్లు సోవియట్ ప్రభుత్వ పత్రిక ఇజ్వెస్తియా నేడొక వ్యాసం ప్రకటించింది. ఈయాంత్రికఅవయవాలు, విశలాంగులకు ఎంతో తోడ్పడుతాయని వ్యాసంలో తెల్పారు.

మానవుడు ఫలానా అవయవం ఫలానా పని చేయాలనుకున్నవెంటనే ఆ ఆలోచన 'శారీరక విద్యుత్తు'గా మారి ఆ అవయవంతో ఆపని చేస్తుందట

నాడీమండలం అందుకోవాలని అనుకోగానే యాంత్రిక హస్తం ఆ నాడీమండలం వ్యాపారంతో పాటు ప్రకటించిన ఫొటోలో చూపించబడింది.

పాకిస్తాన్‌లో అధికారులూ, ఇతరులూ అక్రమంగా ఆర్జించిన ఆస్తులను గురించిదర్యాప్తు జరిపేందుకు ఒక కమిషన్‌ని నియమించడానికి పాకిస్తాన్‌లోని రాజకీయపార్టీలన్నీ నిశ్చయించాయని ప్రభుత్వం నేడు తెలిపింది. ప్రధాని ఫిరోజ్ ఖాన్ నూన్, సుప్రీంకోర్టు మొదలయినవారుకూడా సమావేశంలో పాల్గొన్నారని తెలుపుతూ.

కేరళ పరిస్థితిపై ధేబర్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6

'ఇది మాయాలు గా వచ్చిపోవడమే' నని కేరళలో పర్యటిస్తున్న కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ధేబర్ నేడు పత్రికా విలేఖరులతో అన్నారు. అన్ని విషయాలు కూలంకషంగా విచారించడానికి తనకు వ్యవధిలేదని కూడ శ్రీ ధేబర్ అన్నారు. ఇక్కడ పరిస్థితులు తెలుసుకోవడాన్ని మీరు పర్యటిస్తున్నారు సరే? అని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు శ్రీ ధేబర్ పై సమాధానమిచ్చారు. కేరళలో ప్రభుత్వం తనకు ఇవ్వవలసిన రక్షణ ఇవ్వడం లేదనే భావం వుందనీ, కొందరిలో భయాందోళనకూడ వున్నదని అన్నారు.

"కొన్నిసంవత్సరాలలో ఈ వ్యవహారం రాజకీయాలలో లేక వ్యాపారానికి సంబంధించివుండవచ్చు. కొన్ని సమస్యలు మొత్తం ప్రజలకు సంబంధించి వుండవచ్చు. ప్రభుత్వం తమవిభాగాలను పునరాలోచించాలి. ప్రభుత్వ యంత్రాంగం వైముఖ్యంగా వుండకూడదు."

తాను ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాడ్‌ను కలుసుకొన్నప్పుడు తన అభిప్రాయాలను ఆయనకు తెలియజేస్తానని అన్నారు

మొరార్జీ ప్రయాణానికి విఘాతం

న్యూయార్క్, సెప్టెంబరు 6

శ్రీ దేశాయి ప్రయాణం చేస్తూన్న విమానం దారిలో చెడిపోవటంవలన సౌదీ ఫ్రెంచి విమానాన్ని తెప్పించారు. ప్రయాణీకులను మరోవిమానంలో చేరవేస్తామని బ్రిటిష్ విమాన కార్పొరేషన్ అధికారులు చెప్పారు.

శ్రీ మొరార్జీదేశాయి వాషింగ్టన్‌లో అమెరికా ప్రభుత్వంతో చర్చిస్తారనీ, తదుపరి మాంట్రియాల్‌లో జరుగుతున్న కామన్‌వెల్త్ దేశాల ఆర్థిక మహాసభలో పాల్గొంటారనీ, విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

సోవియట్‌లో నూనె ఉత్పత్తి

మాస్కో, సెప్టెంబరు 6

సోవియట్ యూనియన్‌లో నూనె ఉత్పత్తి త్వరితగతిని పెరిగిపోతోంది. యుద్ధానంతరం మొదటి సంవత్సరంలో జరిగిన నూనె ఉత్పత్తి 2 కోట్ల 17 లక్షల టన్నులు కాగా, 1957లో 9 కోట్ల 83 లక్షలటన్నులకు నూనె ఉత్పత్తి అయింది. మరో 10, 15 సంవత్సరాల్లోనే ఈ సమస్య తీర్చుకుంటి 40 కోట్ల టన్నులకు పెంచుతుంది.

[సభలు - సమావేశాలు]

తెనాలి తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం ఈనెల 9 వ తేదీ ఉదయం 8 గంటలకు పార్టీ ఆఫీసులో జరుగుతుంది.

నూతన పద్ధతులతో - పరికొత్త పోకడలతో - ఆంధ్రలో బుర్రకథ గాయకుడుగా, రచయితగా, పేరు ప్రఖ్యాతులార్జించిన శ్రీ నాజర్‌గారి శిష్యులైన

ప్రసాద్ దళం (వారిచే)

శ్రీ నాజర్‌చే రచియింపబడిన

బొబ్బిలి యుద్ధం

పల్నాటి యుద్ధం

వీరాభిమన్యు

అను కథలు చెప్పబడును. వివరాలకు నాజర్ దళం, అరండల్‌పేట-13 వ లైను గుంటూరు - 2.

సంపాదకవర్గం : కొండా వెంకటరంగారావు (అధ్యక్షులు); కాళ్లకూరి నారాయణరావు, పి. యస్. [illegible] - ఎడిటర్, [illegible], కళ్లకూరి, విశాలాంధ్ర పబ్లిషర్స్ తరఫున కాళ్లకూరి నారాయణరావు, ముద్రణ అండ్ ప్రింటర్స్, విజయవాడ - 2.

ములుగు తాలూకాలో వరదలవల్ల 500 ఇళ్లు మునుగు

ములుగు, సెప్టెంబరు 4

గోదావరి వరదలమూలంగా జయశంకర్ జిల్లా ములుగు తాలూకాలో, ఈటూరు నాగారం ప్రాంతంలో దాదాపు 8 గ్రామాలలో 500 ఇండ్లకు పైగా నీటిమయమైనవి. అనేకమంది ప్రజలు నిర్వాసితులయ్యారు. ఒక్క ఈటూరు నాగారం గ్రామములోనే 150 ఇండ్లకు పైగా జలమయమయ్యాయి. 8 పాకాల బ్యారన్లు కూలిపోయినవి. దాదాపు 15 పుట్టీ లంక పొగాకు కొట్టుకుపోయింది. కత్తిగూడెం, రాయన్నగూడెం, గూడురేవుల, వర్సాపురం, చెంచుపల్లి, గొల్లగూడెం మొదలగు గ్రామములలో వరి జన్న, ఇతర నిలువేదలయిండ్లు నీటమునిగిపోయినవి. ములుగూరు, మంగపేట గ్రామములు చుట్టూ నీటిమయమైంది. వరి పైర్లు దాదాపు ఈ ప్రాంతమంతా నష్టపడి నట్టేనని చెప్పవచ్చు. పొగాకు, మిరప, వాకుమర్లు పూర్తిగా కొట్టిపోయినవి. పుకాసా జొన్నకు సిద్ధమైన రుక్కులు నీటిమయమైనవి. మొక్కజొన్న కంతుగూడ దెబ్బతిన్నది.

వరంగల్లు జిల్లా కలెక్టరు, డిప్యూటీ కలెక్టరు, డి. ఎస్. పి. ములుగు తాలూకా రక్షణ పోలీసు ఉద్యోగస్తులు ఈ నెల 1వ తేదీ సాయంత్రం ఈటూరు నాగారం వచ్చారు. మారల్ సంచార వైద్యశాఖవారు కూడ వ్యానులతో వచ్చారు.

ములుగు తాలూకా శాసనసభ్యులు శ్రీ యస్. రాజేశ్వరరావు గారు తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ పి. రామస్వామ్యగారు ఈ ఈటూరు నాగారం వచ్చి వరదలలో మునిగిన ఇండ్లను పరిశీలించారు. నిర్వాసితులకు తక్షణ సహాయ నిమిత్తంలో అధికారులతో మాట్లాడి భోజన ఏర్పాట్లు చేయించారు. ఈ ఈటూరు నాగారంప్రజలకు ఒకటి రెండు వైపుల్ల దూరంలో ఇళ్లు కట్టుకొనేందుకు తగిన స్థలం చుంచారు చేయాలని కలెక్టరుకు మెమొరాండం ఇచ్చారు.

నిర్వాసితులైన వారికి తాత్కాలిక ఉదరపోషణకు కొంత ధాన్యం 15 నివసములతరైనా ఇవ్వాలని, నిలువేదలైనవారికి ఇండ్లు తిరిగి నిర్మించుకొను నిమిత్తం ఉచితముగా కలప, కొంత డబ్బు ఇవ్వాలని, తక్కువ రుణాలు ఇవ్వాలని, రాకపోకలు తెప్పించాలని మెమొరాండంలో కోరినట్లు తెలిసినది.

ఈ ప్రాంతంలో పలువురు కార్యకర్తలు ప్రముఖులు పాల్గొన్నారు. రామన్న గూడెంలో పలరాళ్లు మునిగి పోయాయి.

వరంగల్లు విద్యార్థుల ఆందోళన

వరదలవల్ల నాగారం నిర్వాసితులయ్యారని, తండ్రి కొరకుండం కష్టంగా వుందని వరంగల్లు విద్యార్థులకు తెలియగానే విద్యార్థులు, ఉపాధ్యాయులు రెండు మూడు గంటలలో 10 బస్తాల ధాన్యం, 10 మూటలు వస్త్రాలు, గుడ్డలు (కొన్ని కొత్తవి) 150/- రూపాయిలూ, ఒకబస్తా పిల్లరసామగ్రి విరాళాలు పోగుచేసి కార్మికులకు తేదీ సాయంకాలం లోపలో విద్యార్థులు స్వయంగా ఈటూరు నాగారం చేర్చారు. 4 వ తేదీ ఉదయం అందించవలసిన్నారు, ఆహార సామగ్రి వంటకానీ జిల్లా కలెక్టరుద్వారా చేయించారు.

నాగపూరు ఆంధ్ర విద్యార్థి సమితి

నాగపూర్, సెప్టెంబరు 1

నాగపూరు ఆంధ్రవిద్యార్థి సమితి కార్యవర్గం ఎన్నికలు జరిగినవి. అధ్యక్షులుగా శ్రీ పి. వి. రత్నం, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎం. నరసింహారావు, కార్యదర్శిగా శ్రీ జి. వి. నారాయణ, సంయుక్త కార్యదర్శిగా శ్రీ ఎం. భాస్కరరావు, కోశాధికారిగా శ్రీ ఎం. సుప్రభాన్యం గారు ఎన్నికయ్యారు.

కొణిజర్ల కమ్యూనిస్టు శాఖ మహాసభ

కొణిజర్ల, సెప్టెంబరు 5

తిరువూరు తాలూకా కొణిజర్ల గ్రామ కమ్యూనిస్టుశాఖ మహాసభ శ్రీ నంబూరు రఘుపతిరావుగారి అధ్యక్షతను జరిగింది. 14 మంది సభ్యులు హాజరయ్యారు. తాలూకా కమిటీ కార్యదర్శి శ్రీ యస్. వీరభద్రరావు, తాలూకాకమిటీ కార్యవర్గ సభ్యులు శ్రీ ఆర్. వేణుగోపాలరావు, జిల్లాకమిటీ కార్యవర్గ సభ్యులు శ్రీ పి. రామారావుగార్లు సమావేశంలో పాల్గొన్నారు.

గ్రామకమిటీ కార్యదర్శి శ్రీ ఎస్. శేషగిరిరావు నివేదిక ప్రవేశపెట్టారు. శ్రీ నంబూరి వెంకగిరిరావుగారు కార్యదర్శిగా, అయిదుగురితో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.

శ్రీ నంబూరి అప్పయ్యగారికి జోహారులర్పిస్తూ తీర్మానించారు. అట్టి ప్రగతి వాస్తవ్యులు శ్రీ శాస్త్రుల సత్యనారాయణగారి అకాల మరణానికి సానుభూతి వెలిబుచ్చారు.

రాత్రికి బ్యాండు మేళంతో పూరేంపు, బహిరంగసభ జరిగాయి. ఊరుగూడు ప్రజానాట్య మండలి దళంవారు "కల్లాటియుద్ధం" బుర్రకథ చెప్పారు.

శ్రీ చింతలపల్లి వెంకట రమణరావు మృతి

గుడివాడ, సెప్టెంబరు 5

శ్రీ చింతలపల్లి వెంకట రమణరావు దాదాపు సంవత్సరం నుండి క్షయతో బాధపడుతూ ఈనెల 3 వ తేదీ సాయంత్రం 6 గంటలకు గుడివాడలో మరణించారు. శ్రీరమణ 1946 నుండి కమ్యూనిస్టుపార్టీలో పార్టీ సభ్యుడుగా వుంటూ, శక్తివంచన లేకుండా పని చేశారు. వీరి మృతికి గుడివాడ పట్టణ కమ్యూనిస్టుకమిటీ జోహార్లు అర్పించుచుంది.

ఘనగిరి తాలూకా కమ్యూనిస్టు కమిటీ

పగిడిపల్లి, సెప్టెంబరు 1

నల్లగొండ జిల్లా పగిడిపల్లి తాలూకా కమ్యూనిస్టు మహాసభను ఈ నెల 27, 28 తేదీలలో భువనగిరిపట్టణంలో జరపాలని తాలూకా కమిటీ సమావేశమై నిర్ణయించింది.

17, 18 తేదీలలో గ్రామ శాఖల మహాసభలు పూర్తి చేయాలని కూడా నిర్ణయించారు.

తెలంగాణాలోని రక్షిత కౌలుదారులను తొలగించడానికి ఆ పరాశక్తి మిత్రులు ప్రభుత్వ భూ సంస్కరణల చట్టము విరుద్ధంగా కమిటీ తీర్మానించింది.

అధికారుల పక్షపాతం

[illegible], సెప్టెంబరు 4

ఈ మధ్య [illegible] తాలూకా [illegible] లో [illegible] అను [illegible] [illegible] యుద్ధం [illegible] పడిన [illegible] పోయాయి. గ్రామములో తక్కిన ఇండ్లలో నీళ్లు నిల్చినందువల్ల చాలా ఇండ్లు కూలిపోయాయి. పెద్దవాగు గ్రిడ్డి ధ్వంసమై కొందరకు పట్టుబట్టలు తప్ప మరేమీ మిగుల లేదు. గ్రామమువదలి మమిపముల [illegible] పట్టుకుపోయి, పంటిగడ్డ మొదలు కొని వస్త్రములవరకు [illegible] కోల్పోయి [illegible] పుట్టినది. ఇవ్వటుకు 8 మైళ్ళ దూరంలో వున్న [illegible] గ్రామమునకు వెండిన ఇన్ స్పెక్టరుగారు కొట్టుకుపోయింది. ఇవ్వటుకు 10 మైళ్ళ దూరంలో వున్న [illegible] గ్రామము [illegible] గ్రిడ్డి ధ్వంసమైనది. [illegible] గ్రామములకు నీరు [illegible] చాలా ఇండ్లు [illegible] గింజలు [illegible] పూర్తిగా తడిసి పోయాయి. కొన్ని ఇండ్లు కొట్టుకు పోయాయి. ప్రభుత్వం ఇంతవరకు ఏమివర్యలు తీసుకొనలేదు.

వీరవల్లి బ్లాకులో ఇతర జిల్లాల రైతుల పర్యటన

వీరవల్లి, సెప్టెంబరు 4

ప్రభుత్వ సహకారశిక్షణశాఖ వారిచే శ్రీకాకుళం, విశాఖపట్నం తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన వివిధ జిల్లాలనుండి ఎన్నుకోబడిన పదకొండుగురు రైతులు కృష్ణాజిల్లా వీరవల్లిబ్లాకును సందర్శించారు.

ఈ సందర్శనలో వారు పెనుమడు, కానుమోలు, ఆగిరిపల్లి, వీరవల్లి, తేలప్రోలు గ్రామములకూడ పర్యటించారు. కానుమోలు గ్రామంలోని కొందరు రైతులకు కలుసుకొని వారి వారి జిల్లాలో అయిన జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమములను వారి వ్యవసాయ అనుభవాలను వివరించారు.

తేలప్రోలు సందర్శనానంతరం వీరు గన్నవరం వెళ్లారు వెళ్ళారు.

లేఖలు

సరసింహులగూడెం పరపతి సంఘం

మహాశయా!

ముదినాల పరగణా సరసింహులగూడెం సహకార పరపతి సంఘానికి శ్రీ కాలకంటి నర్సయ్య కార్యదర్శిగా వుంటున్నారు. సంఘం రికార్డు వీరివద్దనే వుంటున్నది.

ఈ సంఘం తాలూకా బోర్డు దాదాపు 5,000 (పదివేలు) వాయిదా మీద 11 సం. రములకు క్రితం సంఘాన్ని వ్యాపారి వారు స్వాధీన పరచుకొని ఇప్పటి వరకు పరిపాలన చేసినారు. వీరి తాకీదులను గురించి తాకీదాదారులకు వెళ్ళి అడిగినప్పుడు తమకేమీ తెలియదని, వస్త్రవ్యాపారి తమ చేతుతో తీసికొన్నాడని, ఈ బాకీలను ఆయనే వెల్లిస్తారని చెబుతూ వచ్చారు.

ఆగస్టు 28 వ తారీఖున బాకీదారులు కొందరు తమ [illegible] శ్రీ కాలకంటి నర్సయ్య గారికి డబ్బు తీసికొని వెళ్ళినారు.

ఇదేమి రికార్డు తీసికొన్నట్లు వైఅధికారుల మాట సాక్ష్యమిస్తూ మా పేరుతో మేము తీసుకున్న బాకీలకు మీరేబాధ్యులవగలరని పత్రములు [illegible] చేయించినారు. దీనివల్ల బాకీదారులు చాలా ఆందోళన పడుచున్నారు.

అధికారులు తగు చర్యలు తీసుకొని బ్యాంకు వారిని పూర్తిగా బర్తరఫు చేసి, రికార్డును తిరిగి బ్యాంకు వారికి అప్పగించునట్లు చేయగలరు విజ్ఞప్తి.

ఇట్లు,
కొల్లు సర్వప్రసాదరావు,
(సభ్యుడు - నరసింహుల గూడెం సహకార పరపరపతిసంఘం)
జగన్నాథపురం

కానిటరీ ఇన్ స్పెక్టర్ల పరీక్షా ఫలితాలు

మహాశయా,

గత జూన్ నెలలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన కానిటరీ ఇన్ స్పెక్టర్ల పరీక్షా ఫలితాలను ఇంతవరకు ఏ పత్రికలో నను ప్రకటించలేదు. గెజిట్లో కూడ ప్రకటించబడలేదు. పరీక్షలకు హాజరైన వారికి కానిటరీ ఇన్ స్పెక్టర్ల ఫలితాల కోసం తహతహలాడుతూ, ఎదురు చూస్తున్నారు. కావున దయచేసి ప్రభుత్వవారు వీరికాలం ప్రకటిస్తారని ఆశిస్తాను.

ఇట్లు
వేదాంతం శ్రీనివాసాచార్యులు
ఏలూరు.

విశాఖ జిల్లాలో జడ్పీలు

విశాఖ జిల్లాలో సహకారంతో పట్టాలు తరవడంవలన ఇంతవరకు కొన్ని తాలూకాల్లో పరిపాటి పాటుపోవడమే కాకుండా, మిగతా పంటలకు కూడా తీరని నష్టం సంభవించింది.

ఇది ఇలా ఉండగా పన్నుల బకాయిలు చెల్లించమని, రైతులను హెచ్చరిస్తూ రెవిన్యూ అధికారులు విచక్షణా రహితంగా నోటీసులు జారీచేస్తున్నారు. అప్పులు తీర్చలేకపోవడం నిర్బంధంగా జరుగుతున్నారు.

అన్ని విధాల నష్టపడిన ఈ జిల్లాను ప్రభుత్వం కనువు ప్రాంతంగా ప్రకటించవలెను. ఈ సమస్యలను కానవసభ్యులుకూడా చేపడుతున్నారు. ఇది చాలా శోచనీయం.

ఇట్లు
పోరుల రామారావు, నిడదవోలు.

ఖమ్మం - వీరభద్రగూడెం ప్రయాణీకుల బక్కట్లు

మహాశయా,

తూర్పు ఖమ్మంనుండి సాయంత్రం ఒక బస్సు ఖమ్మంకు రాత్రిభోజనం ఖమ్మం - కరకగూడెం [illegible] వున్న [illegible] ఉదయాన బయలుదేరి 8 గంటలకు ఖమ్మం చేరుతుంది. ఈ బస్సు వుదుటవలన కోర్టు, మార్కెట్టు ప్రయాణీకులకు గాక, రైలు ప్రయాణీకులకు కూడా సౌకర్యం వుండేది. యిటీవల ఈ బస్సును తీసివేశారు. ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వంవారు తిరిగి దీనిని ప్రవేశపెట్టి ఒక బస్సు వదిలిపెట్టవలసిందిగా కోరుతున్నాను.

కె. వెంకటనారాయణ,
ప్రధాన కార్యదర్శి,
ఖమ్మం తాలూకా [illegible]

ఆర్. యం. ఓ. వుండేచో ఆస్పత్రిలోగాదా?

మహాశయా,

ప్రభుత్వ ఆస్పత్రులలో ఆర్. యం. ఓ. లుంటారు. ఆ అక్షరాలను విడదీస్తే రిజిస్టర్డ్ మెడికల్ ఆఫీసరు అవుతుంది. అంటే ఆస్పత్రిలో రోగులకు వైద్యం పెట్టుకున్నవారికి మాత్రమే అని. [illegible] వారు అధికారంలో వుంటారు. రోగులకు ఆస్పత్రిలోనే వుంటారు. ఆర్. యం. ఓ. గారిని ఎల్లవేళలా అందుబాటులో వుండాలి.

కాని గుంటూరు ఆస్పత్రి కెళ్లితే ఆర్. యం. ఓ. లేరు. సెలవుపై వెళ్లారు. సరేపోయాలుగాని, ఉద్యోగి గాని లేకగాని, కాంపౌండరుగాని పనివున్నవి. ఈ ఉద్యోగి పట్టణంలో మకాంపెట్టి ఎక్కడో వుంటున్నారు. రోగులు ఇబ్బందులు పడుతున్నారు.

డాక్టర్లకొరత వున్నదని మాన్యమంత్రి పత్రికలో చెబుతూంటారు. కాని, వైద్యరంగాన్ని బట్టి వున్నవారిని బట్టి పనిచేయిస్తున్నట్లు తోచదు. ఇప్పటికైనా ఆర్. యం. ఓ. గారిని గృహప్రవేశం కమ్మని ఆశిస్తారా?

యస్. కనకరాజారావు
గుంటూరు

అపనిగడ్డ హైస్కూలుకు ఉపాధ్యాయులకొరత

మహాశయా!

అవనిగడ్డ హైస్కూల్లో యస్. యస్. యల్. సి. విద్యార్థులు నుండి మూడు సెక్షనులు చేయుటకు తగినంతమంది ఉన్నప్పటికీ ఇంతవరకు వీరికి విభజనకు అధికారులు అంగీకరించలేదు. స్కూల్లో సెలవు దాదాపు రెండు మాసములైనది. మూడవ బడిలో జరిగిపోయినా ఇంతవరకు యీ [illegible] విద్యార్థులకు [illegible] మంది [illegible] నియమించలేదు. ఒక సబ్జెక్టు [illegible], ఒక సబ్జెక్టు [illegible] తీసుకు అవసరంగా [illegible] కావలసి యున్నారు. మూడో కొరకట్లను, గ్రామ [illegible] విభజన [illegible] పోవుటకట్లను ఉన్న [illegible] విద్యార్థుల సంఖ్యనుబట్టి మాస్టర్ పోస్టులు మంజూరు చేయవలసియున్నది.

స్కూల్ పరీక్షలకు హాజరైన యస్. యస్. యల్. సి. విద్యార్థులకు ఇంత మంది ప్రమోషన్లతో పాలాలు పంచి పిడలేదు. 114 మంది విద్యార్థులను మూడు [illegible] వలపిలుచుండిగా రెండు [illegible] పాలం [illegible] పడుపు [illegible] తమ [illegible] తీసుకొని [illegible] పోతలపించినా పోతున్నారు.

ఆర్. యం.
అవనిగడ్డ

ఆస్పత్రిలో మందుల కొరత

[illegible], అక్టోబరు 4

పేరాల పేరాల ప్రభుత్వ ఆస్పత్రులలో మందులు లేక [illegible] పేరాల - పేరాలలో [illegible] వున్నారు. ఆ ఆస్పత్రి పోయిన తోలులకు మందులు లేవని, ఇంజక్షనులు కొనుక్కొని రమ్మని చీట్లు వ్రాసివస్తున్నారు. రోగులు అధికధరలు పెట్టి మందులు ఇంజక్షనులు [illegible] తప్పడంలేదు.

ఉప్పర పాకల స్థితి

[illegible],

సుమారు తొలుతలో [illegible] ప్రభుత్వ ఆదరణ [illegible] ఉప్పర పాకలు [illegible] వారికి ఆశించారు. కాని ఈ సంవత్సరం [illegible] తెలియనవారుండి యింతవరకు హైదరాబాద్ పౌరులకు [illegible] ఉపాధ్యాయిని లేదు. క్రింద [illegible] లభించి అయిన ప్రధానోపాధ్యాయిని ఫ్రాన్సీ యింతవరకు గ్రామానికి రాలేదు. ఇదేమి [illegible] తీర్మానించి [illegible] ఉప్పర పాకల [illegible] ఉపాధ్యాయిని [illegible] ఇవ్వగలరని [illegible] కోరుచున్నాము.

[illegible] అంగీకారం

రిక్షా డ్రైవర్ల తగాదా పరిష్కారం

కొత్తపేట, సెప్టెంబరు 4

పశ్చిమ గోదావరిజిల్లా కొత్తపేట నియోజకవర్గంలో, యజమానులకు పనిచేసే అడ్డె లేనాడా ఈ నెల 8 వ తేదీ పరిష్కారమైంది.

ఈ సంవత్సరాలో రోడ్డు పొడవునా రైతులు నివసించే ఎలుకు రిక్షా కార్మికుల సమావేశం జరిగింది. శ్రీ పరణం సూర్యారావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ నరేంద్ర సూర్యారావుగారు ఉపన్యసించారు.

అనంతరం యీ క్రింది వారితో యూనియన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీ పరణం సూర్యారావు, ఉపాధ్యక్షులు: శ్రీ పద్మి కాంతన్న, కార్యదర్శి: శ్రీ జాన్ పరుచూరి అప్పారావు, సహాయ కార్యదర్శి: శ్రీ [illegible] సూర్యనారాయణ, కోశాధికారి: శ్రీ [illegible] సూర్యారావు, మరో పద కొండుమంది సభ్యులను ఎన్నుకున్నారు.

నిడదవోలు రిక్షా కార్మికుల వారి సంఘం తెగుపు రిక్షాలు తీసుకువచ్చి తమతో సహకరించినందుకు వారిని అభినందిస్తూ తీర్మానించారు. యజమానులు కార్మికులకిచ్చిన రేటు [illegible] 1.40 అద్దెకు 1.20 లకు తగ్గించి, 81.5.60 నుండి అన్ని రిక్షాలు ఒకేరేటు 1.00 కే యిస్తామని గ్రామానికివ్వవలసిన రిక్షాలను సమకూర్చుతామని అధికారులు తీర్మానించారు. వేతన యూనియన్ రాష్ట్రకార్యదర్శి కేసిక్కలో వుండటానికి అంగీకరించారు.

అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రత్యేక శిక్షణ

మోటూరు, సెప్టెంబరు 5

కృష్ణాజిల్లా మోటూరు కమ్యూనిటీ డెవలప్‌మెంటు బ్లాకువారి ఆధ్వర్యాన మోటూరులో ఆగస్టు 29, 30, 31 తేదీలలో 50 మంది గ్రామస్థులకు వ్యవసాయం, పశువైద్య, సీడ్ పాలనల విషయములలో ప్రత్యేక శిక్షణ యివ్వబడినది.

మోటూరులో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం

మోటూరు, సెప్టెంబరు 5

కృష్ణాజిల్లా మోటూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుచేయవలసిందిగా గ్రామ ప్రజలు ఈ మధ్యనే కోరారు. శ్రీ కొలంశెట్టి కృష్ణమూర్తిగారు (పంచాయతీ అధ్యక్షులు) రు 1116, శ్రీ కొలంశెట్టి పుల్లేశ్వరరావు 50 సెంట్లభూమి, శ్రీ కొలంశెట్టి సుబ్బారావు 10 సెంట్లభూమి, శ్రీ కొలంశెట్టి నరసింగధరరావు రు 500 లు, శ్రీ కొలంశెట్టి కొండేశ్వరరావు రు 116 లు, శ్రీ కృష్ణంటూ ఆదెయ్య 10 సెంట్లభూమి, శ్రీ బిన్నకోట కొటేశ్వరరావు రు 116 లు, ఇంకా తడికెలు 10 సెంట్లు రు 4800 లు 90 సెంట్లభూమి వాగ్దానంచేశారు.

చెడుగుడి పోటీలు

మాజేటిపేట, సెప్టెంబరు 8

మాజేటిపేటలో అక్టోబరు నెలలో చెడుగుడుపోటీలు జరపాలని మాజేటిపేట స్పోర్టింగ్ క్లబ్ సభ్యుల సమావేశంలో నిర్ణయించారు.

పోటీలలో పాల్గొన దలచినవారు 1-10-58 లోగా దరఖాస్తులు స్పోర్టింగ్ క్లబ్, మాజేటిపేట పంపవలసివుంటుంది. నెలకు టీములకు రు. 100 విలువకల శాశ్వత రోలింగ్ కప్పు బహూకరిస్తారు.

క్లబ్ అధ్యక్షులుగా శ్రీ పి. కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ యం. అప్పారావు, శ్రీ పి. వి. దేవతారావు, కోశాధికారిగా శ్రీ పెండుల సాంబశివరావు, సహాయ కార్యదర్శులుగా శ్రీయుతులు టి. రోథశాలపతిరావు, కె. రామారావుగార్లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

మోటూరులో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం

మోటూరు, సెప్టెంబరు 5

కృష్ణాజిల్లా కేంద్రమైన మోటూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుచేయవలసిందిగా గ్రామ ప్రజలు ఈ మధ్యనే కోరారు. శ్రీ కొలంశెట్టి కృష్ణమూర్తిగారు (పంచాయతీ అధ్యక్షులు) రు 1116, శ్రీ కొలంశెట్టి పుల్లేశ్వరరావు 50 సెంట్లభూమి, శ్రీ కొలంశెట్టి సుబ్బారావు 10 సెంట్లభూమి, శ్రీ కొలంశెట్టి నరసింగధరరావు రు 500 లు, శ్రీ కొలంశెట్టి కొండేశ్వరరావు రు 116 లు, శ్రీ కృష్ణంటూ ఆదెయ్య 10 సెంట్లభూమి, శ్రీ బిన్నకోట కొటేశ్వరరావు రు 116 లు, ఇంకా తడికెలు 10 సెంట్లు రు 4800 లు 90 సెంట్లభూమి వాగ్దానంచేశారు.

బోర్డు పాఠశాలకు రు 4 వేలు విరాళం

చినపిడిగాల, సెప్టెంబరు 6

కృష్ణాజిల్లా చినపిడిగాల గ్రామ కాపురస్తులు శ్రీ అక్కినేని వెంకటరత్నంగారు రూ. 4,000 లు, కాపిల విద్యాశాఖ వారికి గ్రామంలో బోర్డు ఎలిమెంటరీ పాఠశాలకొరకు నాలుగువేల రూపాయలకు నివేశస్థలం కొని దాన పత్రం ద్వారా జిల్లాబోర్డు వారికి వ్రాసియిచ్చారు. ఈ స్థలంలో పాఠశాల భవనం నిర్మించడానికి అయిన ఖర్చులో సగం భరించడానికి వాగ్దానం చేశారు.

భమిడిపాటివారి స్మారకసభ

పామర్రు, సెప్టెంబరు 8

పామర్రు పాఠశాలలో లలిత కళాసమితి ఆధ్వర్యాన హాస్యబ్రహ్మ శ్రీ భమిడిపాటి రామేశ్వరరావుగారి స్మారకసభ జరిగింది. శ్రీ కోగంటి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు అధ్యక్షత వహించారు.

చెందులూరులో పశువుల ఆసుపత్రి

చెందులూరు, సెప్టెంబరు 5

పశ్చిమ గోదావరిజిల్లా చెందులూరు వాస్తవ్యులు శ్రీ మంటపాటి నరసయ్యగారి జ్ఞాపకార్థంగా వేయబడిన భవనంలో పశువుల ఆస్పత్రి ఆగస్టు 25 వ తేదీన ప్రారంభోత్సవం జరిగింది. కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరసయ్య (ఎం. యస్. ఎ) గారు సభకు అధ్యక్షత వహించారు.

జిల్లాకలెక్టరు శ్రీ ప్రకాశరావుగారు పశువుల ఆస్పత్రిని ప్రారంభిస్తూ, రు 4000 లు విలువగల భవనాన్ని కొని ఆస్పత్రికి ఉచితంగా యిచ్చిన శ్రీ మంటపాటి నరసయ్య నిస్వార్థతను కొనియాడారు.

సభలు సమావేశాలు

కృష్ణాజిల్లా కోటూరు తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ యీ నెల 18, 19 తేదీలలో బుచ్చిరెడ్డిపాలెంలో జరుగుతుంది.

ఉపాధ్యాయ సంఘాల సమావేశం

[illegible], సెప్టెంబరు 8

సూర్యాపేట తాలూకాలో [illegible] పట్టణాలలో [illegible] ఉపాధ్యాయులకు [illegible] ప్రాముఖ్యతగా [illegible] పాడు, [illegible], [illegible], [illegible] మొదలగు గ్రామములలో [illegible] ఉపాధ్యాయులు [illegible] ఆంధ్రప్రదేశ్ [illegible] ఉపాధ్యాయులు [illegible] ఉపాధ్యాయులు [illegible] ఉపాధ్యాయులు